WWW.SAKSHYAM.COM
Telangana
సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 267
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

## స్వదేశీ ఉత్పత్తులను వాడండి

### దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం: ప్రజలకు మోడీ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(సాక్ష్యం): నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం – మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ÷ు సంస్కరణలు అమలులోకి మిగతా 2 లో..

## విదేశీ నిపుణుల కోసం చైనా కొత్తగా 'కే-వీసా' విధానం

**వచ్చే నెల 1నుంచి ఈ కొత్త వీసా అమలు**

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సాక్ష్యం): అంతర్జాతీయంగా నిపుణులను ఆకర్షించడంలో అమెరికాకు గట్టి పోటీ ఇచ్చేందుకు చైనా సిద్ధమైంది. విదేశీ యువ ప్రతిభావంతులను తమ దేశానికి 2 లో

## బాధ్యతారాహిత్యమే

- ఊహాజనిత కథనాలు దురదృష్టకరం
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక
- పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సాక్ష్యం): అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై 2 లో

## నవంబరులో మూడు దశల్లో బీహార్ పోలింగ్!

**నవంబరు 5 నుంచి 15 మధ్య ఎన్నికలు!!**

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సాక్ష్యం): బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల సందడి మొదలైంది. ప్రస్తుత శాసనసభ గడువు మరో రెండు నెలల్లో ముగియనుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఏర్పాట్లను వేగవంతం చేసింది. 2 లో

## నక్సలైట్లకు మరో ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు

హైదరాబాద్,సెప్టెంబర్ 22(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ ఇద్దరు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు 2 లో

# భూ సేకరణ వేగవంతం చేయండి

## చిన్నచిన్న కారణాలతో పనులు ఆసల్యం కారాదు

- రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ
- భూ సేకరణ విషయంలో మానవీయ కోణం
- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- రహదారుల నిర్మాణంపై సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్ 22(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో మిగతా 3 లో..



## నేడు మేడారం సందర్శనకు సీఎం రాక

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు,సెప్టెంబర్22(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, మిగతా 3 లో..



## బంగారం ధరలు మరింత ప్రియం

### వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్22(సాక్ష్యం): బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల మిగతా 3 లో..

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

- పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం
- తుపాకులగూడెం వద్ద ప్రాజెక్టు నిర్మాణం
- 48 రేడియల్ లిఫ్ట్ గేట్లతో నిర్మాణం

రాయ్‌పూర్,సెప్టెంబర్ 22(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప–పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. మిగతా 2 లో..

## సింగరేణి కార్మికులకు దసరా బోనాంజా

- 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కో కారమికుడికి రూ.1,95,610 చెల్లింపు
- సింగరేణి సంస్థ ఓ ఉద్యోగాల గనిలాంటిది
- మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి




హైదరాబాద్,సెప్టెంబర్22(సాక్ష్యం): దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి మిగతా 3 లో..

## ఔటర్ రింగ్ రోడ్డు వరకు కోర్ అర్బన్ సిటీ

3 లో

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలి
- ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సొంత భవనాలు
- హైదరాబాద్‌కు క్లీన్ సిటీ ఇమేజీ తీసుకురావాలి
- తగిన ప్రణాలికలు అధికాలు సిద్ధం చేయండి
- అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు
- వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్
- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

### తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22(సాక్ష్యం): ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, మిగతా 2 లో..

## పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్‌ఛేంజర్

- నర్మెట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు వెల్లడి
- ఎమ్మెల్సీలతో కలసి ఫ్యాక్టరీని సందర్శించిన హరీష్



సిద్దిపేట,సెప్టెంబర్ 22(సాక్ష్యం): నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో మిగతా 2 లో..

## కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

- ఫోన్‌ట్యాపింగ్ నిందితుల వాంగ్మూలం ఆధారంగా ఆరోపణలు
- క్షమాపణలు చెప్పడం కూడా అనవసరం

హైదరాబాద్,సెప్టెంబర్ 22(సాక్ష్యం): కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మిగతా 2 లో..

## నగరంలో మరోమారు కుంభవృష్టి

### భారీ వర్షంతో తల్లడిల్లిన రాజధాని

హైదరాబాద్,సెప్టెంబర్ 22 (సాక్ష్యం): రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు మిగతా 2 లో..

**పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచిన నీరు**

**నదులను తలపిస్తున్న పలు ప్రాంతాలు**

**పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు**



# సంపాదకీయం

## తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచులందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు.ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మీ స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది. ఈ బతుకమ్మ పండుగ వర్షాకాలం చివరలో, శీతాకాలం తొలిరోజుల్లో ప్రతియేటా దర్శన మిస్తుంది.

## నవంబరులో మూడు దశల్లో బీహార్ పోలింగ్!

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో కీలకమైన ఛఠ్ పూజ పండుగ తర్వాత ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని భావిస్తున్న ఈసీ, నవంబరు 5 నుంచి 15వ తేదీ మధ్య మూడు దశల్లో పోలింగ్ నిర్వహించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చే వారం కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు. ఆయన పర్యటన ముగిసిన తర్వాత, అక్టోబరు మొదటి వారంలో ఎన్నికల పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీహార్ అసెంబ్లీ గడువు నవంబరు 22వ తేదీతో ముగియనుంది. ఈలోగా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.మరోవైపు, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ తీవ్ర వివాదాస్పదంగా మారింది. జాబితా నుంచి ఏకంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్టు విపక్షాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి. ఈసీ చర్యను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం, సెప్టెంబరు 30న ప్రకటించే తుది ఓటర్ల జాబితా చట్టవిరుద్ధంగా ఉందని తేలితే మొత్తం జాబితాను రద్దు చేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. కాగా, 2020లో కూడా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లోనే జరిగాయి. మొత్తం 243 స్థానాలకు జరిగిన ఆ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి విజయం సాధించి అధికారాన్ని నిలబెట్టుకోగా, ఆర్జేడీ నేతృత్వంలోని కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

## కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

## విదేశీ నిపుణుల కోసం చైనా కొత్తగా 'కే-వీసా' విధానం

మొదటిపేజీ తరువాయి..

రప్పించే లక్ష్యంతో 'కే-వీసా' పేరుతో సరికొత్త వీసా విధానాన్ని ప్రకటించింది. ముఖ్యంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) రంగాల్లోని నిపుణులకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త విధానం వచ్చే నెల 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది.ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా నిబంధనలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో చైనా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికాలో వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడం వంటి చర్యలతో భారత్, చైనా లాంటి దేశాల నిపుణులకు అవకాశాలు తగ్గుతున్నాయని భావిస్తున్న తరుణంలో, చైనా ఈ కొత్త వీసాతో వారికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపుతోంది.ఈ కే-వీసా నిబంధనలను చాలా సరళంగా రూపొందించారు. ముఖ్యంగా, వీసా కోసం స్థానిక కంపెనీ స్పాన్సర్‌షిప్ అవసరం లేకపోవడం నిపుణులకు అతిపెద్ద ఊరట. ప్రస్తుతం చైనాలో 12 రకాల వీసా కేటగిరీలు ఉండగా, ఇప్పుడు కే-వీసాను 13వ కేటగిరీగా చేర్చారు. ఈ వీసాకు దరఖాస్తు చేసుకోవాలంటే గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా పరిశోధన సంస్థ నుంచి స్టెమ్ విభాగాల్లో కనీసం బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. తమ అర్హతను నిరూపించుకోవడానికి అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అమెరికా వెలుపల కొత్త అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఎందరో ప్రతిభావంతులకు చైనా నిర్ణయం కలిసివచ్చే అంశంగా కనిపిస్తోంది.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

మొదటిపేజీ తరువాయి..

ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ- ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. గోదావరి నదిపై సమ్మక్క సాగర్ బ్యారేజ్ ప్రాజెక్టు సాగునీటి స్థిరీకరణ, తాగునీరు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో నిర్మించ తలపెట్టారు. ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్ద ప్రారంభించారు. ఇది ఇంద్రావతి-గోదావరి లింక్ కోసం ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు మొదట 'కంతనపల్లి బ్యారేజ్'గా ప్రతిపాదించారు. ఇది పీవీ నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్ట్‌లో భాగం 2016లో భూసేకరణ సమస్యలు నివారించేందుకు స్థానాన్ని మార్చారు. 2017 ఫిబ్రవరి 13న నిర్మాణం ప్రారంభమైంది. 2020 ఫిబ్రవరి 13న తుపాకులగూడెం బ్యారేజ్‌ను 'సమ్మక్క బ్యారేజ్'గా పేరు మార్చారు. ఇది సమ్మక్క సరలమ్మ జాతరకు సమీపంలో ఉండటం వల్ల ఈ పేరు పెట్టారు. దీని నిర్మాణ బాధ్యతను రిథ్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టింది. ఈ ప్రాజెక్టు ఏటూరునాగరం వన్యప్రాణుల అడవి సంరక్షణ ప్రాంతానికి సమీపంలో ఉంది. ఈ ప్రాజెక్టు 83 మీటర్ల ఎత్తుతో 1,132 మీటర్ల పొడవుతో 48 రేడియల్ లిఫ్ట్ గేట్లతో నిర్మించనున్నారు.

## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్‌ఛేంజర్

మొదటిపేజీ తరువాయి..

ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా? అని హరీశ్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందన్నారు. మనం చాలా ఫాక్టరీలు చూస్తుంటామని.. కానీ, ఇది భిన్నమైందన్నారు. ఈ ప్రాంత రైతుల నవశకానికి ఈ ఫ్యాక్టరీ నాంది అని తెలిపారు. గాలిలో తేమ ఎక్కువ ఉన్న చోటనే పామాయిల్ పండుతుందని.. కేసీఆర్ కృషితో రాష్ట్రమంతా పామాయిల్‌కు అనుకూలంగా మారిందన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం వస్తుందన్న ఆయన.. ఉద్యోగులకు నెల రోజుకు జీతం వస్తే.. పామాయిల్ రైతులకు 20 రోజులకే డబ్బులు చేతికి అందుతాయన్నారు. ఇక్కడికి నీళ్లొచ్చినా.. ఆయిల్‌పామ్ సాగవుతున్నా అంతా కాళేశ్వరం పుణ్యమేనన్నారు. 2022 జూన్ 5న రామచంద్రాపూర్‌లోని మడుపు ఎల్లారెడ్డి పొలంలో మొదటి మొక్కతో నాంది పలికామని.. అందరినీ బ్రతిమాలి నాదే బాధ్యత అని భరోసా ఇస్తే పామాయిల్ సాగు చేశారని హరీశ్‌రావుకు గుర్తు చేశారు. చుట్టు-పక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీతో ప్రయోజనం ఉంటు-ందన్నారు. మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగు చేసి ఫ్యాక్టరీ పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. అత్యాధునిక -టె-క్నాలజీతో ఈ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టు-కొని తిరుగుతున్నారని సె-టైర్లు వేశారు. మన ప్రభుత్వం ఉంటే ఏడాది ముందే ఫ్యాక్టరీ ప్రారంభమయ్యేదన్నారు. వంద టన్నుల ఆయిల్ పామ్ గెలలకు 19 టన్నుల పామాయిల్ వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. గోద్రెజ్, పతంజలి సహా అనేక కంపెనీల ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీని చూసిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పెట్టాలన్నది కేసీఆర్ సంకల్పమని.. రైతును రాజును చేసే పంట ఆయిల్ పామ్ సాగు అని తెలిపారు. ఎకరానికి లక్షన్నర రూపాయలు వచ్చే బంగారం లాంటి పంట ఆయిల్ పామ్ అని.. ఇందులో ఇంతర పంటగా కోకో సాగు చేస్తే మరో లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలతో ఎకరానికి ఏడాదికి రూ. 2.50లక్షల ఆదాయం వస్తుందని వివరించారు.

## నగరంలో మరోమారు కుంభవృష్టి



మొదటిపేజీ తరువాయి..

- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.



## బాధ్యతారాహిత్యమే

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్



బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.

## నక్సలైట్లకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మరణించారు. వీరిని మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. మహారాష్ట్ర- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని అటవీ ప్రాంతంలో నక్సలైట్లు నక్కి ఉన్నారనే సమాచారంతో బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలోనే అబూజ్‌మడ్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మరణించినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన వీరిపై రూ. 40లక్షల చొప్పున రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.మరోవైపు మావోయిస్టులతో సాగుతున్న పోరులో భద్రతా బలగాలు భారీ విజయాన్ని నమోదు చేశాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందించారు. మహారాష్ట్ర- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఇద్దరు మావోయిస్టు అగ్రనేతలను హతమార్చారని, రెడ్ టెర్రరిజం వెన్నుముకను బలగాలు విరిచేస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటివరకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో 249 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఇటీవలె సెప్టెంబర్ 11న జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది నక్సలైట్లు మరణించారు. ఇందులో కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ కూడా ఉన్నారు. ఇంకా బీజాపూర్, నారాయణపుర్, సుక్మా, కాంకేర్, దంతేవాడ జిల్లాల్లో 67 మంది మావోయిస్టులు ఆయుధాలు వీడి పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారిలో 49 మందిపై 2 కోట్ల 27 లక్షల రూపాయల రివార్డు ఉన్నట్లు అధికారులు వివరించారు.కాగా, 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టుల ఏరివేత ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆయుధాలను వదిలి సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ పాటించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది.

# భూ సేకరణ వేగవంతం చేయండి



మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగవంతంచేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ–అమరావతి–మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ–లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు– చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్–విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు–సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు– అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉంటు–ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల–మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, –టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్– జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్– దియోసుగూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు– కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు– వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ– అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలు చేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎ÷–లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతో అనుమతులుఆలస్యమవతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలో అవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలోచొరవ చూపి అటవీఅనుమతుల పక్రియనుత్వరగా పూర్తి చేయాలని పీసీసీఎఫ్డాక్టర్సువర్ణకు సీఎం సూచించారు. తమకార్యాలయ నిర్మాణానికి హైదరాబాద్‌లో రెండు ఎకరాల భూమి కేటాయించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వారికి అవసరమైన భూమిని చూసి పక్రియ ప్రారంభించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తమ విజ్ఞప్తికి సత్వరమే స్పందించి నందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శికె.రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలువి.శేషాద్రి, కె.ఎస్. శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రిఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శివినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐరీజినల్ఆఫీసర్శివశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శిఅహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డు వరకు కోర్ అర్బన్ సిటీ

- ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలి
- ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సొంత భవనాలు
- హైదరాబాద్‌కు క్లీన్ సిటీ ఇమేజీ తీసుకురావాలి
- తగిన ప్రణాలికలు అధికాలు సిద్ధం చేయండి
- అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు
- వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్
- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ సూచన

హైదరాబాద్,సెప్టెంబర్ 22(సాక్షం): ఔటర్ రింగ్ రోడ్డు వరకు కోర్ అర్బన్ సిటీని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విద్య, వైద్యం, రోడ్డు రవాణా, పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలన్నారు. కబ్జాల నుంచి విముక్తి పొందిన ప్రభుత్వ భూముల్లో స్కూళ్లకు అధునాతన భవనాలు నిర్మించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ సొంత భవనాలు నిర్మించేవిధంగా ప్రణాళికలు చేయాలన్నారు. హైదరాబాద్‌కు క్లీన్ సిటీ ఇమేజీ తీసుకువచ్చేందుకు నిరంతరం శ్రమించాలని చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులకు రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సచివాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై ప్రతిపాదనలపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు.ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ పోలీసింగ్ విధానం అమలు చేయాలని అధికారులను రేవంత్‌రెడ్డి ఆదేశించారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో అంబర్‌పేట స్మశాన వాటికను అధునాతనంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ ప్రాంతాలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అన్ని హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను ప్రజల మౌలిక వసతులకు అద్దం పట్టే గ్లోబల్ సిటీకి చిరునామాగా అభివృద్ధి చేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు. జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రోడ్డు రవాణా, పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని సీఎం ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి గ్రేటర్ సిటీకి లక్షలాది కుటుంబాలు వలస వస్తున్నాయని రేవంత్ రెడ్డి వివరించారు. సిటీ పరిధితో పాటు పెరుగుతున్న జనాభాకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అధునాతనంగా అందించే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. కోర్ అర్బన్ సిటీ అభివృద్ధి ప్రణాళికను అయిదు ప్రధాన అంశాలుగా విభజించి, మొత్తం 111 ప్రతిపాదనలను ప్రత్యేక సీఎస్ జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే ప్రతిపాదనలను మరింత లోతుగా పరిశీలించి మౌలిక వసతులను ప్రపంచ స్థాయి అధునాతన ప్రమాణాలతో అందించేందుకు పెద్దపీట వేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. పైపై మెరుగులు కాకుండా పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తెలంగాణ కోర్ అర్బన్ సిటీని అభివృద్ధి చేయాలని చెప్పారు. అరకొర వసతులతో ఉన్న నాలుగైదు స్కూళ్లను ఒకే సముదాయంలోకి తీసుకువస్తే మంచి ఫలితాలుంటాయని టీచర్ల కొరత తీరిపోతుందన్నారు. పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్ కూడా స్కూల్లోనే అందించి, ప్రభుత్వం తరపున ట్రాన్స్‌పోర్ట్ అందించాలని సూచించారు. దీంతో పేద, మధ్యతరగతి తల్లిదండ్రులపై ఫీజుల భారం తగ్గడంతో పాటు ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య పిల్లల భవితకు దోహదపడుతుందన్నారు. వెంటనే ఈ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని విద్యాశాఖను సీఎం ఆదేశించారు. పేదలందరికీ తక్షణ వైద్య సాయం అందుబాటులో ఉండేలా ప్రత్యేక క్లినిక్‌లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సిటీలో గంటల కొద్దీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ స్టడీ జరగాలని, ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా జరిగేందుకు అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. నగరంలోని అన్ని జంక్షన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సీఎం చెప్పారు. గూగుల్ సహకారంతో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రణాళిక వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి పోలీసు విభాగాన్ని ఆదేశించారు. సిటీలో వర్షం పడితే ట్రాఫిక్ గంటల కొద్దీ ఆగిపోతుందని, జంక్షన్లలో నీళ్లు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని సీఎం చెప్పారు.ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా హుస్సేన్ సాగర్ 2.0ను అన్ని హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. స్కై వాక్, సైకిల్ ట్రాక్, మల్టీ లెవల్ పార్కింగ్ తో పాటు పర్యాటకులను ఆకట్టుకునే నిర్మాణాలు చేపట్టాలన్నారు. కోర్ అర్బన్ సిటీలోని పార్కులన్నింటినీ పిల్లలను ఆకట్టుకునేలా, ఆహ్లాదంగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం అన్నారు. ఇప్పుడున్న పార్కులన్నీ సీనియర్ సిటిజన్లకు, వాకర్లకు పనికొచ్చేవిగా మారిపోయాయని అన్నారు. అన్ని పార్కుల్లో చిల్డ్రన్ జోన్ తో పాటు పిల్లల ఆటపాటలకు వీలుగా ఆకట్టుకునే ప్లే జోన్లను అభివృద్ధి చేయాలన్నారు.అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలన్నారు. డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి సేవించి పట్టుబడితే బాధితులుగా చూడవద్దని, కనీసం పది రోజుల పాటు రీహాబిలిటేషన్ సెంటర్లో ఉంచాలని సీఎం అన్నారు. చర్లపల్లి జైలు ప్రాంగణంలోనే రీహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలని.. నిర్వహణ, పర్యవేక్షణకు మాజీ మిలిటరీ అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో సీఎస్, డీజీపీ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు– చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు–అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు–సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# సింగరేణి కార్మికులకు దసరా బోనాంజా



మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు– బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు– కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు– ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



## బంగారం ధరలు మరింత ప్రియం

మొదటిపేజీ తరువాయి..

10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.



## నేడు మేడారం సందర్శనకు సీఎం రాక

మొదటిపేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు–చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు–పాట్లు–లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

**CHANGE OF NAME**

I, KOTHAKONDA HIMA BINDU, W/o. KOTHAKONDA VENU, R/o. Oorjita Grand Viera 3, Beside Santosh Dhaba, Gundlapochampally Village Road, Medchal District, Hyderabad- 500 014, Telangana, Have Changed My name from SYKAM HIMA BINDU REDDY (Old Name) to KOTHAKONDA HIMA BINDU (New Name) for all purposes.

## అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం సద్వినియోగం చేసుకోవాలి:ఐసిడిపిఓ లావణ్య కుమారి

చిట్యాల సెప్టెంబర్ 22(సాక్ష్యం):
ప్రతి గర్భవతి అంగన్వాడీ కేంద్రంలోని ఆరోగ్య లక్ష్మి భోజనం సద్వినియోగం చేసుకోవాలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి లావణ్య అన్నారు. చిట్యాల పట్టణంలో శ్రీ శక్తి భవనంలో మహిళా సమైక్య కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ సంఘబంధ మహిళల తో పోషణ మాసం మహిళలకు పోషణ స్థితి గురించి ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండడం అంటే సమతుల ఆహారము మిల్లెట్స్ రోజు ఆహారంలో తీసుకోవాలని






ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని గర్భవతి నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. శ్యామ్ మామ్ పిల్లలు పోషణ లోపం లేకుండా ఉండాలి వయసుకు తగ్గ బరువు బరువు తగ్గ ఎత్తు ప్రతి బిడ్డ ఉండాలి. బిడ్డకు పుట్టగానే తల్లిపాలు ఇవ్వాలని నెల వరకు బిడ్డకు పాలు ఇవ్వాలి ఎలాంటి ఇతర పదార్థాలు పెట్టకుండా ఉండాలని అన్నారు. అంతకుముందు చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో పోషణ మాసంలో కార్యక్రమంలో సిడిపిఓ లావణ్య పాల్గొని విత్తనాలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ వెంకటమ్మ డివిఎం మోహన్ రెడ్డి ఏపీఎం శ్రీదేవి సి పి రేణుక జ్యోతి రమాదేవి మండల సమైక్య అధ్యక్షురాలు ఆవుల మాధవి కార్యదర్శి సుధారాణి కవిత భగవాన్ సభ్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల పంపిణీ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేములకి వినతిపత్రం అందజేత

**చిట్యాల సెప్టెంబర్ 22 (సాక్ష్యం):**
చిన్న కాపర్తి గ్రామంలోని నిరుపేదల ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమికి పట్టాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను కలిసి వినతిపత్రం అందజేశారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు సిపిఎం మండల బృందం ఎమ్మెల్యే వేముల వీరేశం ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కాపర్తి గ్రామంలో ఇరువై సంవత్సరాల క్రితం పేదల ఇళ్ళ స్థలాల కోసం కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమి ఇతర అవసరాలకు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే గ్రామ పంచాయతీ,పల్లె ప్రకృతి వనం, క్రీడా మైదానం , రైతు వేదికల నిర్మాణాలు జరుపడమే కాకుండా ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్, అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు అని తెలిపారు.వెంటనే ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, చిన్న కాపర్తి సిపిఎం నాయకులు రూపని ఇద్దయ్య, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ,ఈరమళ్ళ మణెమ్మ,రుద్రారపు బిక్షం, కోనేటి శివ కుమార్,చుక్క నర్సింహా, బాలరాజు,సాయి, వెంకటయ్య, సుధాకర్, సైదులు, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ సీఐ శివశంకర్ కు మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యంలో అభినందనలు

కోదాడ సెప్టెంబర్ 22 (సాక్ష్యం)
కోదాడ సిఐ శివ శంకర్ నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా



ఎస్పీ నరసింహ చేతుల మీదుగా రివార్డు తీసుకోవడం అభినందనీయమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. సోమవారం కోదాడ పట్టణ సిఐ కార్యాలయంలో ఇటీవల ఎస్పీ నుండి రివార్డు పొందిన సిఐ శివశంకర్ కు స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్లతో కలిసి ఘనంగా అభినందించి మాట్లాడారు. కోదాడ పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలని కోరారు. విధి నిర్వహణలో అంకితభావం, శాంతిభద్రతలకు నిరంతర కృషి చేస్తున్న పోలీస్ అధికారులకు ప్రజల నుండి నిత్య ఆదరణ ఉంటుందన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించి భవిష్యత్తులో సిఐ శివశంకర్ మరెన్నో అవార్డులు రివార్డులు పొందాలని ఆకాంక్షించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాలు

### బాలత్రిపుర సుందరి దేవీ రూపం లో కనకదుర్గ అమ్మవారు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు

చిట్యాల, సెప్టెంబర్ 22(సాక్ష్యం):
చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు ఉత్సవాలకు హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలను అందజేశారు.ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ,ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ లు పూర్ణకుంభంతో స్వాగతం పలకడం జరిగింది. ఎమ్మెల్యే పూజా కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడాతు ప్రజలందరి జీవితాల్లో సంతోషం,



ఆనందం,శ్రేయస్సు, అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆలయంను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని నవరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయటం పట్ల ఆలయ కమిటీని అభినందించారు.కాగా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి,శివాలయం కమిటీ చైర్మన్ రంగా వెంకన్న,బాల నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు,కనకదుర్గ ఆలయ కమిటీ డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి,వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్,గంజి వెంకటేశం,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల






దేవదాసు,జిల్లా కాంగ్రెస్ నాయకులు (ఎన్నారై) దుబ్బాక అమరేందర్ రెడ్డి,మండల పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,జడల చిన్న మల్లయ్య,నాయకులు వనమా వెంకటేశ్వర్లు,పాటి మాధవరెడ్డి, ఎద్దులపూరి కృష్ణ,బెల్లి సత్తయ్య,పందిరి గీత రమేష్, వేలుపల్లి వెంకటేశ్వర్లు,తేరటుపల్లి హనుమంతు,సిలివేరు శేఖర్,మల్లెబోయిన మల్లేష్ యాదవ్,ఏర్పుల పరమేష్,బొబ్బలి రాంరెడ్డి,ఏళ్ల చంద్రశేఖర్,సిలివేరు శేఖర్,దేశపాక రాజేష్,దామనూరి అశోక్,పోషబోయిన నరసింహ,ఆవుల సతీష్,చెరుకుపల్లి శ్రీశైలం,సల్ల రాజు,సహా అర్చకులు దుర్గేష్ శర్మ, గోవిందు శర్మ,శుభం, సూరజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం

సాక్ష్యం న్యూస్ నల్గొండ
నల్గొండ, సెప్టెంబర్ 22, 2025: వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నల్గొండలోని విద్యుత్



కాలనీ, మరిగూడ వద్ద ఏథర్ ఎలక్ట్రిక్ షోరూమ్‌ను ఏథర్ ఎనర్జీ లిమిటెడ్ జోనల్ హెడ్ మురళీ కృష్ణన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వెహికల్స్ ఈ ప్రాంతానికి తీసుకురావడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ షోరూమ్‌లో కంపెనీ తాజా ఎలక్ట్రిక్ వాహన మోడల్స్ అన్నీ ఉన్నాయన్నారు. ఇందులో ఇటీవల విడుదలైన జెన్-5 450 సిరీస్, ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా మోడల్స్ కూడా ఉన్నాయని చెప్పారు. ఆధునిక డిజైన్‌లో టచ్ స్క్రీన్ ఫీచర్లు, కొత్త రంగులు, మెరుగైన రేంజ్ వంటి అప్‌గ్రేడ్ ఆప్షన్లు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఓపెనింగ్ సందర్భంగా రూ.18,500/- వరకూ పండుగ ఆఫర్లు, ప్రత్యేక రాయితీలు కలవన్నారు. ఈ కొత్త రిటైల్ షోరూమ్ ప్రారంభం ద్వారా ఏథర్ ఎనర్జీ తెలంగాణలోని నల్గొండ జిల్లా వరకు తన వ్యాపార విస్తరణలో ఒక కీలకమైన మైలురాయిని చేరుకుందన్నారు.
ఈ సందర్భంగా వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తేజ పవన్ కుమార్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మాకు ఒక ఏథర్




షోరూమ్ ఉందన్నారు. మా పని తీరు నచ్చి నల్గొండలో మరో అవకాశం ఇచ్చారన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలలో ఏథర్ అత్యంత ప్రాధాన్యత కలిగిన వాహనం అన్నారు. నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. నల్గొండ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు బాగా అమ్ముడవుతున్నాయని చెప్పారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. ఈ వాహనాలు కస్టమర్లను పెట్రోల్ ఖర్చుల నుంచి విముక్తి కల్పిస్తాయన్నారు. స్టైలిష్‌గా కూడా ఉంటాయన్నారు.
మహబూబ్‌నగర్‌లో మా మార్కెట్ షేర్ ప్రస్తుతం 30 శాతం ఉందని చెప్పారు. నల్గొండలో కూడా సమానమైన మార్కెట్ షేర్ సాధించడమే లక్ష్యమన్నారు. దసరా సీజన్లో కస్టమర్ల కోసం ఆకర్షణీయమైన ఆఫర్లు కలవన్నారు. మా ప్రత్యేకత ఏమిటంటే, ఏదైనా పాత వాహనాన్ని ఏథర్ వాహనంతో ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఫైనాన్స్ సౌకర్యాన్ని కూడా అందిస్తున్నామని తెలిపారు. తక్కువ డౌన్ పేమెంట్, తక్కువ వడ్డీ రేట్లు కలవన్నారు. కస్టమర్ల సౌలభ్యం కోసం నల్గొండలో కొన్ని చార్జింగ్ స్టేషన్లు కూడా ప్రారంభించబడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏథర్ ఎనర్జీ రీజినల్ మేనేజర్ కెవిన్ హెన్రీ, నెట్‌వర్క్ మేనేజర్ శామంత్, వీటీ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు

కోదాడ సెప్టెంబర్ 22 (సాక్ష్యం)
రైతులు ఉచిత భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం పిఎసిఎస్ లో పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల కోసం 24 గంటలు కష్టపడి పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇఫ్ కో కంపెనీ ఉమ్మడి నల్గొండ జిల్లా మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతూ సంకట హరణ






భీమా పథకం కింద ఇఫ్ కో కంపెనీ నానో ఎరువులు కొనుగోలు చేయడం ద్వారా రైతులకు ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. భీమ యొక్క నియమ నిబంధనలను రైతులకు వివరించారు. ఏప్రిల్ నెలలో నల్లజాల కోదండరావు మృతి చెందగా వారు నానో ఎరువులను సహకార సంఘం ద్వారా తీసుకున్నారు. వారి కుటుంబానికి సంకట హరణ పథకం కింద రెండు లక్షల రూపాయల చెక్కును పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు చేతుల మీదుగా మృతుడి భార్య లలితకు అందజేయడం జరిగిందని తెలిపారు.. అనంతరం రైతులకు నానో యూరియా గురించి అవగాహన కల్పించారు. పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అన్యం రవీంద్రరెడ్డి, మదడి శ్రీను, గుగులోతు రవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించాం..

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

నారాయణ ఖేడ్, సెప్టెంబర్ 22( సాక్ష్యం న్యూస్ ):
పెద్ద శంకరంపేట్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అందరికీ కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించడం జరిగిందని



నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు.. సోమవారం సాయంత్రం పెద్ద శంకరంపేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. గతంలో పెద్దశంకరపేట మండల పరిధిలోని ఇసుకపాయల తాండాకు చెందిన సుమలత అనే మహిళకు 2017లో వివాహం జరిగిందని ఉద్దేశపూర్వకంగా కళ్యాణ లక్ష్మి చెక్కు ఇవ్వలేదని తనపై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు.. ఆమె భర్త నాలుగు వివాహాలు చేసుకున్నట్లు అధికారులు గుర్తించి చెక్కు మంజూరు చేయలేదని వివరించారు....
ప్రస్తుత ఎమ్మెల్యే సంజీవరెడ్డి గత సంవత్సరం నర నుండి దాదాపు రెండు సంవత్సరాల నుండి వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి అప్లికేషన్ లపై ఎమ్మెల్యే సంతకాలు పెట్టకుండా ఆపుతున్నారని అందుకు సంబంధించిన ఆన్లైన్ స్టేటస్ పేపర్లు సాక్ష్యంగా ఉన్నాయని చూపించారు.... వీటిపై కలెక్టర్కు కూడా కంప్లైంట్ ఇచ్చి తొందరగా లబ్ధిదారులకు చెక్కులు అందేలా చూడాలని కలిసి వచ్చామని చెప్పారు... కక్షపూరిత రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. నాయకులు రమేష్ దత్తు మాణిక్ రెడ్డి సుభాష్ అశోక్ అంజయ్య గోపాల్ యాదవ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## చండి గ్రామంలో చండిక మాత ఆలయంలో దేవినవరాత్రి ఉత్సవాలు ప్రారంభం!!

**సాక్ష్యం న్యూస్, శివంపేట:**
శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామంలో 16వ శతాబ్దంలో చంద్ర భాను ఆధ్వర్యంలో స్థాపితమైన చండికామాత ఆలయంలో దుర్గామాత నవరాత్రులు ప్రారంభం అయినాయని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. మండలంలోని వివిధ గ్రామాల భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొంది ,అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెంది గ్రామస్తులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



## ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్థరహితం

**వలిగొండ/ సెప్టెంబర్ 22 (సాక్ష్యం):** ఇటీవల సంగె%శీ% గ్రామంలో ధాన్య లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్ లో వలిగొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు



పాశం సత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సంగెం లో వలిగొండ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు చేసిన ధాన్యం కుంభకోణంలో సంబంధం ఉన్న వారిపై అధికారులు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నారని, ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పని కల్పించుకొని ఆ గ్రామానికి చెందిన రైస్ మిల్లు యజమానిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అండదండలతో తప్పించుకున్నారని ఆరోపించడం సరైందికాదని అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎంతటి వారైనా తప్పుచేస్తే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని, ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, గరిసె రవి, వంగాల అశోక్ గౌడ్, బత్తిని సహదేవ, ఉద్దగిరి భాస్కర్, లింగయ్య, గంగాపురం దైవాధీనం, తుమ్మల శ్రీనివాస్, రేగు శ్రీనివాస్, చిలుగూరి సత్తిరెడ్డి, జక్క జంగారెడ్డి, కొండూరు సాయి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వేములను కలిసిన
## వెలిమినేడు పిఏసిఎస్ పాలకవర్గం



**చిట్యాల సెప్టెంబర్ 22(సాక్ష్యం)** నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం ని వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం లో జరిగిన సాధారణ పాలకవర్గ సమావేశంలో చర్చించిన విషయాలు సంఘం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల గురించి ఎమ్మెల్యేలకు వివరించడం జరిగింది. అలాగే బొంగోని చెరువు రోడ్డులో ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐఓసీ పెట్రోల్ బంకు ప్రారంభోత్సవానికి విచ్చేయాలని ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,డైరెక్టర్ లు పిశాటి బీష్మా రెడ్డి,ఏదుళ్ల అజిత్ రెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్,మామిడి శ్రీరాములు,సీ ఇ ఓ బొంతల అంజిరెడ్డి,రైతులు టేకుల అంజిరెడ్డి,మేడి స్వామి, సుర్కంటి సత్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులకు
## ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
– కునూరు సంజయ్ దాసు గౌడ్



**చిట్యాల సెప్టెంబర్ 22(సాక్ష్యం)** తెలంగాణ ఉద్యమకారులకు అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను దసరా కానుకగా అందజేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారడు కునూరు సంజయ్ దాస్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గుండ్రంపల్లి,సుంకెనపల్లి గ్రామాలలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులను కలిసి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకోవడం జరిగింది అనంతరము గుండ్రంపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాలకు మలిదశ ఉద్యమ కారులకు 250 గజాల ప్రభుత్వ స్థలం కల్పించి ఇల్లు మంజూరు చేయలి, రాజకీయంగా గుర్తింపు, ఉద్యమ సమయంలో మరణించిన ఉద్యమకారుల కుటుంబాలకు ఆదర్శమైన పెన్షన్ కల్పించాలని అన్నారు. ఉద్యమకారుల డేటా సేకరణ చేసి అర్హత ఆధారంగా ఉద్యమకారుల డిమాండ్లను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జోగు అశోక్,బోడిగ అంజయ్య గౌడ్,జోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**చిట్యాల సెప్టెంబర్ 22(సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో పదో వార్డు ముత్యాలమ్మ గూడెం కాలనీలో శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 15వ దుర్గ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభం అయ్యాయి. అమ్మవారు నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ,బెల్లం నవీన్ కుమార్, కంభంపాటి సతీష్,బోయ సురేష్,గండూరి రామకృష్ణ, ఐలాపురం నరేష్,చింతపల్లి ప్రవీణ్ కుమార్,సిలువేరు రిశ్వంత్, గండూరి భాను,బొడ్డుపల్లి ఉపేందర్,బత్తుల రమేష్,గూడ అఖిల్,తీగల శ్రీకాంత్,మావిళ్ళ యాదమ్మ,పిల్లి రవి,గూడ సాయి కిరణ్,తీర్పాల గణేష్,చింతపల్లి మహేష్,కొత్తకొండ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ మన సంస్కృతిలో అంతర్భాగం
– మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు
– కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్



**చౌటుప్పల్ సెప్టెంబర్ 22 (సాక్ష్యం)** బతుకమ్మ పండుగ.. మన తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు బతుకమ్మలను అందంగా పేర్చి, పాటలకు అనుగుణంగా బతుకమ్మ ఆడారు. విద్యార్థినిల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ బతుకమ్మ అనేది మన సంస్కృతిలో అంతర్భాగమన్నారు. విద్యార్థులు తెలంగాణ సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. మన సంప్రదాయాలను బావితరానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి మహేందర్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సదాశివపేట బసవేశ్వర మందిరంలో తెలంగాణ
## సాంప్రదాయ మైనటువంటి బతుకమ్మ సంబరాలు వీరశైవ లింగాయత్



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణములులోని బసవేశ్వర మందిరంలో తెలంగాణ సాంప్రదాయమైనటువంటి బతుకమ్మ సంబరాలను వీరశైవ లింగాయత్ మహిళా విభాగం ఎడ్ల బజార్ మహిళల చే ఘనంగా నిర్వహించారు జిల్లా కార్యనిర్వహక మహిళ అధ్యక్షురాలు అనిశెట్టి అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఎంగిలి బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభించామని తెలిపారు, ఎంతో భక్తి శ్రద్ధలతో పూలతో ఈ వేడుకలు నిర్వహించామన్నారు ప్రభుత్వం కూడా మహిళల పట్ల ఉన్న గౌరవంతో బతుకమ్మను పండుగను మన రాష్ట్రపండుగ చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు ప్రతిరోజు పువ్వులు దేవునికి పెట్టి పూజించే వాళ్ళము కానీ ఈ బతుకమ్మ రోజున పూలకే పూజించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు అన్నపూర్ణ స్వాతి సంధ్య రమ శోభ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
– చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్




**చౌటుప్పల్ సెప్టెంబర్ 22 (సాక్ష్యం )** సైబర్ నేరాల పట్ల విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రం గాంధీ పార్క్ పరిధిలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సిఐ మన్మధ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు పెరుగుతున్న సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90% పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకొని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. వాటి కట్టడికి అప్రమత్తత ఒకటే మార్గమన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్షణికావేశలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం పెరిగిన తర్వాత మహిళలు, చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో ఆలోచన విధానాలలో మార్పు చేసుకుని దురగాథలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. వాటిని కట్టడి చట్టాల ద్వారానే కాక మనుషుల మస్తిష్కాల్లో మార్పు రావాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అజయ్ భార్గవ్, ఎస్ఐ నర్సిరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ సిల్వేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు రాజేష్, లింగస్వామి, నవ్య, రజిత, పి జ్యోతి,భాగ్యలక్ష్మి, ఎల్ జ్యోతి, ప్రత్యూష, రాజు, బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, జంగారెడ్డి, రాణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### నిరుపేద చేనేత
## కుటుంబానికి చందన స్కూల్ ఆర్థికసహాయం



**చౌటుప్పల్ సెప్టెంబర్ 22( సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు మెరుగు సత్యనారాయణ కుటుంబానికి చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వరు రామేశ్వరి – గోవర్ధన్ దంపతులు 5000/– రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మగ్గంపై వస్త్రాలు నేసే సత్యనారాయణ – వరమ్మ దంపతులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. కుటుంబ పెద్దలైన ఇద్దరు అనారోగ్యానికి గురికావడంతో కుటుంబం నడవలేని పరిస్థితిలో ఉన్నారు. వారి యొక్క స్థితిగతుల గురించి తెలిసి వారికి తమవంతుగా ఆర్థిక సహాయం చేయడం మా మనసుకు తృప్తి కలిగించిందని అన్నారు. ఇంకా ఎవరైనా వారికి దాతలై వారి కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా పత్రికా ప్రకరణ ద్వారా కోరారు.

### మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఆర్‌యుబి డ్రైనేజ్ సమస్యలపై
## రైల్వే అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**మల్కాజ్గిరి సెప్టెంబర్ 22 (సాక్ష్యం న్యూస్)** మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజ్గిరి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలలో ఒకటైన రైల్వే సంబంధిత సమస్యల పరిష్కారం కోసం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుంమార్ శ్రీవాత్సవ ను, హైదరాబాద్ డిఆర్ఎం సంతోష్ కుమార్ వర్మ ను, సికింద్రాబాద్ డిఆర్ఎం గోపాలకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న రైల్వే ఆర్ యుబిల నిర్మాణం, డ్రైనేజ్ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. అధికారులు సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, అమీన్ఉద్దీన్, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, భాగ్యానందరావు, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి జిల్లాలోపట్నం మాణిక్యం
## జన్మదిన సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం










**సదాశివపేట సాక్ష్యన్యూస్** సంగారెడ్డి జిల్లా లోపట్నం మాణిక్యం జన్మదిన సందర్భంగాఅన్నదానం,పండ్ల పంపిణీ,కేక్ కటింగ్ కార్యక్రమాలు. అన్నం పరబ్రహ్మ స్వరూపం, దేవుడు అందరినీ ఒకేలాగా పుట్టించలేదు కానీ ఆకలిని మాత్రం ఒకే విధంగా పుట్టించాడు. ఆకలి అన్నవారికి మనం పట్టెడన్నం పెడదాము వారి అలసిన కన్నుల్లో ఆనందాన్ని చూద్దాం అంటూపట్నం మాణిక్యం ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం చేస్తూనే ఉంది. ఈరోజు శ్రీ పట్నం మాణిక్యం డిసిసిబి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా జన్మదిన సందర్భంగా సంగారెడ్డి పట్టణం ప్రభుత్వాసుపత్రిలోని వందలాదిమందికి అన్నదానం, పండ్ల పంపిణీ చేసి తమ ప్రియతమ నాయకునికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సంగారెడ్డి నియోజకవర్గం పిఎంకె యువసేన నాయకులు. ఈ కార్యక్రమంలోని టిఆర్ఎస్ నాయకులు, పిఎంకె యువసేన నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

### సరైన పోషకాహారంతో
## ఆరోగ్యకరమైన ఎదుగుదల
పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బిందు



**ఖానాపురం సెప్టెంబర్ 22 ( సాక్ష్యం న్యూస్ ) :** పిల్లలకు సరైన పోషకాహారం అందించడం వల్ల ఆరోగ్యకరమైన ఎదుగుదల ఉంటుందని నర్సంపేట మెడికల్ కాలేజీ కి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బిందు అన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు పిల్లలకు ,మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించి , తగిన సూచనలు ఇచ్చారు. డాక్టర్ బిందు మాట్లాడుతూ పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి వేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరం నిమోనియా , ఇలాంటివి వస్తే తప్పనిసరిగా పిల్లల వైద్య నిపుణులను సంప్రదించాలని తెలిపారు. సరైన పోషకాహారం వల్ల పిల్లలలోఎదుగుదల ఉంటుందన్నారు. పిల్లలకు శీతల పానీయాలు ఐస్ క్రీం, స్వీట్స్ బయటి ఆహారం తినిపించకూడదని సూచించారు. మహిళలు ఆరోగ్యకరంగా ఉండాలంటే నాణ్యత గల పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత వైద్య సిబ్బంది దామోదర్ రెడ్డి దేవికచిన్ని, హేమలత కనక లక్ష్మి ,శ్రీనివాస చారి భాస్కర్ హరికిషన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### శివంపేటలో కోదండ రామస్వామి
## దేవాలయంలో దుర్గ మాత కొలువుదీరే.!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో దుర్గామాత మండపం ఏర్పాటుచేసి దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య వేద పండితులు శ్రీ శాస్తుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. సోమవారం రోజు నుంచి దేవి నవరాత్రులు కావడంతో ప్రారంభం కావడంతో పెద్ద ఎత్తున దుర్గామాత మాలాధారణ ధరించారు. అనంతరం శాస్త్రుల రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శతనామావళి వేదమంత్రాలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ధూప దీప నైవేద్యం అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పురహితులు మాట్లాడుతూ అమ్మవారికి 11 రోజులు విశేష అలంకార రూపంలో అమ్మవారు దర్శనం ఇస్తారని అన్నారు. ఒకటవ రోజు,సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి , 2 వ రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రీ దేవి, 3 వ రోజు బుధవారం శ్రీ అన్నపూర్ణాదేవి, 4 వ రోజు గురువారం శ్రీ కాత్యాయని దేవి,5 వ రోజు శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి, 6 వ రోజుశనివారం లలిత త్రిపుర సుందరి దేవి, 7 వ రోజు ఆదివారం శ్రీ మహా చండీ దేవి, 8 వ రోజు సోమవారం, సరస్వతి దేవి, 9 వ రోజు మంగళవారం శ్రీ దుర్గా భవాని దేవి, 10 వ రోజు బుధవారం శ్రీ మహిషాసుర వర్ధిని దేవి , 11 వరోజుగురువారం శ్రీ రాజరాజేశ్వరి దేవి. రూపంలో 11 రోజులు అమ్మవారు విశేషాలు అలంకార రూపంలో దర్శనం ఇస్తారని అన్నారు. దుర్గాదేవి ఆశీస్సులు పొంది అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పురోహితులు శ్రీ శాస్తుల రాఘవేంద్ర శర్మ మరియు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డా కడియం కావ్య



**వరంగల్ సెప్టెంబర్ 22 ( సాక్ష్యం న్యూస్ ) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భద్రకాళి అమ్మవారిని, వేయి స్తంభాల ఆలయంలో దుర్గామాతను సోమవారం స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని, సమాజానికి శుభసూచక మార్గదర్శకత్వాన్ని అందిస్తాయన్నారు. వరంగల్ చారిత్రక ఆలయాలు, దేవాలయాలు మన సంస్కృతి వైభవానికి ప్రతీకలని తెలిపారు. దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వరంగల్ మహానగరం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం ఆలయాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తాను కృషి చేస్తానని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

**పారిశ్రామివేత్తలు పారిపోయేలా ఉండరాదు**
**పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు**
**అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటి సిఎం పవన్**

అమరావతి,సెప్టెంబర్22(సాక్ష్యం): పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి విషయంలో జాగరూకతతో వ్యవహరించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

## పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణ

**చోరీ జరిగిన మరుసటి రోజే ఛార్జ్‌షీట్**
**అంతా అనుమానంగా ఉందన్నమంత్రి లోకేశ్**
**ప్రైవేట్ మెడికల్ కాళాశాలలపై పిపిపి విధానం**

అమరావతి,సెప్టెంబర్ 22(సాక్ష్యం): పరకామణి చోరీపై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని.. అందుకనే బయటకు వచ్చిందన్నారు. సోమవారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ.. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి.. అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని.. మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని.. అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్‌పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీనిపై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు... అడుక్కు తిననివ్వదు అన్నట్టు- జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని.. ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్‌మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని.. దీని ద్వారా సొసైటీ-లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటు-ందని... ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాంలోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత - టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని.. వెంటనే గ్రౌండ్ చేయడంపై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజనరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని... మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.

## దేశానికి ఈరోజు శుభదినం

**జీఎస్టీ తగ్గింపులపై బిజెపి నేతలు**

అమరావతి,సెప్టెంబర్ 22(సాక్ష్యం): ఈరోజు భారతదేశానికి శుభదినమని మంత్రి సత్యాకుమార్, బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల తరఫున ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చి నాలుగు స్లాబులను రెండు స్లాబులకు ప్రధాని తీసుకువచ్చారని తెలిపారు. దేశంలోని ప్రతీ వర్గానికి మేలు చేసేలా ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. అనేక వస్తువులను 12 శాతం, 18శాతం నుంచి 5శాతానికి తెచ్చారన్నారు. ప్రాణాధార ఔషధాలను సున్నా శాతం జీఎస్టీకి తెచ్చారని తెలిపారు. ఆర్థిక శాఖా మంత్రి నిర్మల సీతారామన్‌కు కూడా తెలుగు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. హెల్త్ ఇన్సూరెన్స్‌లపై ఉన్న జీఎస్టీని 18నుంచి 0 శాతానికి తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ స్లాబుల మార్పులతో దసరా ముందుగా వచ్చిందని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని అన్నారు. శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు జీఎస్టీ స్లాబ్‌లను కుదించడంపై చేసిన తీర్మానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మరోవైపు.. థాంక్యూ మోదీ నినాదంతో బీజేపీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ చిత్రం ఉన్న టీ- షర్ట్లు ధరించి వచ్చారు బీజేపీ సభ్యులు.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**మేడిన్ ఇండియా మరింత బలోపేతం**

**స్వదశీ వస్తువులనే వినియోగించాలి**

**జిఎస్టీ లాభాలపై కరపత్రాలతో ఇంటింటి ప్రచారం**

**అసెంబ్లీలో వెల్లడించిన సిఎం చంద్రబాబు నాయుడు**

అమరావతి,సెప్టెంబర్ 22: జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం




చంద్రబాబు మాట్లాడారు .గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు



భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్‌ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం.

10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

**ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి: బాబు**

విశాఖపట్టణం, సెప్టెంబర్ 22(సాక్ష్యం): సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు-చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకుడిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీయులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీయులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ-నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ- నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

# మహారాష్ట్ర, యూపిలను మించాలి

**ఆదాయం వచ్చే పంటలకు ప్రోత్సాహం**

**25 లక్షల హెక్టార్లకు హార్టికల్చర్ పెంపు**

**వ్యవసాయరంగపై చర్చలోసిఎం చంద్రబాబు**

**వ్యవసాయాన్ని జగన్ నిర్లక్ష్యం చేశారన్న అచ్చన్నాయుడు**

అమరావతి,సెప్టెంబర్ 22(సాక్ష్యం): ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు.

వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు-సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో



హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి' అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి సందడి

**అమ్మవారిని దర్శించుకున్న మంత్రులు**
**ఏయేడు 20లక్షల మంది వస్తారని అంచనా**
**హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి**

విజయవాడ,సెప్టెంబర్22(సాక్ష్యం): ఈ ఏడాది దుర్గమ్మ దర్శనానికి సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేసినట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం దసరా ఉత్సవాల తొలిరోజు కావడంతో



విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మ శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఎపి మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు, తదితరులు దుర్గమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం అనిత మీడియాతో మాట్లాడుతూ ... తెలుగు ప్రజలందరికీ ఆమె దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. అంగరంగ వైభవంగా అమ్మవారి దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. జనాల కోసం తగిన ఏర్పాట్లు- చేశామని, మొత్తం 36 విభాగాల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు- చేశారని, 4,500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు- చేసినట్లు- వివరించారు. గతేడాది దసరా నవరాత్రుల్లో 13 లక్షల మంది ప్రజలు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ ఏడాది సుమారు 20 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేక స్లాట్ ఏర్పాటు- చేశాం.. ఆ సమయంలో వారు దర్శనం చేసుకుంటారు. వీఐపీ యాత్రికులు దర్శనానికి వచ్చినా.. సామాన్యులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు- చేశాం. వైద్య సిబ్బందిని కూడా అందుబాటు-లో ఉంచాం. స్త్రీ శక్తి పథకం వల్ల ఉచిత బస్సుల్లో చాలా మంది మహిళలు వస్తారని ఆశిస్తున్నాం. రాబోయే సంవత్సరాల్లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలని అమ్మవారిని కోరుకున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు శక్తిని, యుక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నా. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అనిత తెలిపారు.

# భారతదేశంలో దొంగలు పడ్డారు: డా “ పులుగుజ్జు సురేష్

దేశంలో సంక్షేమం కరువై..సంక్షోభంలోకి : పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్
నేటి పాలకుల పుణ్యమా..? డ్రగ్స్ కు అడ్డాగా భారత్ ..! కంచర్ల నాగేశ్వరరావు గౌడ్
“ స్వేఛ్ఛ నుంచి చెరసాలలోకి “ అట్టహాసంగా పుస్తక ఆవిష్కరణ ...
దేశంలో మత స్వేఛ్ఛ – స్వప్నమా..? సత్యమా..? : రచయిత “ డా” పులుగుజ్జు సురేష్ “
ఈ పుస్తకం మతం కోసం రాయలేదు..మనిషి కోసమే ...
చేయూతనిద్దాం..ఆశయాన్ని గెలిపిద్దాం : సి.ఆర్ ఐ.ఐ.జాతీయ అధ్యక్షులు
కుల, మత, జాతులకు అతీతంగా “ పుస్తకావిష్కరణ “ : కొత్తపల్లి విజయ్ కుమార్



**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతు విరోధి : శనివారం నాడు ప్రకాశంజిల్లా “ కంభం” పట్టణంలో గల ఏపీ ఎన్జీవో హోం ఆవరణలో “ స్వేచ్ఛ నుంచి చెరసాల్లోకి “ మత స్వేచ్ఛ “ స్వప్నమా..? సత్యమా..?అనే లోతైన అంశాలతో కూడిన ఆధారాలతో సహా నిర్భయంగా,నిర్మొహమాటంగా రాసి,ముద్రణతో సహా పూర్తిచేసుకుని దేశంలోని నిమ్నజాతుల ఆశాకిరణమై,బహుజనుల బానిస సంకెళ్ళను తెంచుకుంటూ ఆవిష్కరించబడిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది.ముందుగా పుస్తక పరిచయం “ డా.మార్క్ ఆశీర్వాదం “ ప్రారంభించగా పుస్తక ఆవిష్కరణ అనునది “ పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు “ షేక్ మగ్బుల్ బాషా “ మరియు “ ఫాదర్ జాన్ రంగయ్య “ మరియు జై స్వరాజ్ పార్టీ ప్రకాశంజిల్లా అధ్యక్షులు,పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర మీడియా ఇంచార్జ్ “ కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ “ అను ముగ్గురి చేతుల మీదగా ఘనంగా పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథులుగా “ డా.పి మనోజ్ “, “గుర్రం శోభనబాబు “పిజికల్ డైరెక్టర్,“ బిచ్చపోగు జయరావు “(రచయిత),మరియు టి.వి.7 ఎలక్ట్రానిక్ యూట్యూబ్ మీడియా సీఈవో “ ఆర్ పి రాజు “మరియు “ మూడమంచు బాలగూరవయ్య యాదవ్ “ అనువారు తమ విలువైన ప్రసంగాలను వీక్షకులకు వినిపించడం జరిగింది.ఈ పుస్తకం ఆవిష్కరణలో కుల,మత,జాతుల తారతమ్యాలు లేకుండా లౌకికవాదంతో ఎంతో గొప్పగా ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమానికి “ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా “ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు “ కొత్తపల్లి విజయ్ కుమార్ “ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా “ పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా “ వ్యవస్థాపకులు ,” బిర్సాముండా “ జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ రచయిత డా “ పులుగుజ్జు సురేష్ “ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ స్వేఛ్ఛ నుంచి చెరసాలలోకి “ మత స్వేఛ్ఛ – స్వప్నమా..? సత్యమా..? అనే పుస్తకం దేశంలో ఓ మతం కోసమో..?ఓ జాతి కోసమో..? ఓ కులం కోసమో..? రచించలేదని కేవలం మనిషి కోసమే మాత్రమే రాయడం జరిగిందన్నారు.ఇందుకోసం తాను మూడేళ్లు ఎంతో కష్టపడి,దేశ వ్యాప్తంగా కులం,మతం,వర్ణం ముసుగులో జరుగుతున్న దోపిడిల తీవ్రతల పై దేశంలో ఏర్పడ్డ సంక్షోభాల పై సమగ్రంగా సంబంధిత ఆధారాలతో సహా సామాన్య పౌరునికి సులభంగా అర్థమయ్యే రీతిలో రచించడం జరిగిందన్నారు.అలాగే దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ “ రైతు విరోధి “ అని “ బిర్సాముండా “ జాతీయ అవార్డు గ్రహీత డా “ పులుగుజ్జు ఎండి శేఖర్,చిట్టెం ప్రేమ్ కుమార్,దార బాలకృష్ణ,చింతగుంట్ల కిరణ్,చాట్ల పవన్ కుమార్,యాద్దనపూడి నవీన్, కందుల రమేష్,కువ్వారపు రాజేష్, పల్లె ప్రసాద్,కంభంపాటి మరియ బాబు(కురిచేడు), వినుకొండ ప్రభాకర్, కుంపటి భాస్కర్, పాలకీటి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# దిగుబడులు తగ్గి నష్టపోయిన రైతాంగం పట్ల ప్రభుత్వం బాధ్యత వహించాలి

## – మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట సెప్టెంబర్ 22 ( సాక్ష్యం న్యూస్ ) :** యూరియా కొరతతో పంట దిగుబడులు 50 శాతం తగ్గాయని ,అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న పంటను సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ యూరియా కొరత వల్ల రైతాంగం వరి, మొక్కజొన్న, పత్తి పంట , 50 శాతం పైబడి దిగుబడి నష్టపోవడం జరిగిందన్నారు. వచ్చినటువంటి మొక్కజొన్న పంట ముందుగా చేతికి వచ్చింది ఇప్పటి వరకు 1951 రూపాయి ధరకి రైతుల అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలోచన లేకపోవడం రైతులకు సంబంధించిన పంటల కొనుగోళ్లలో కుంభకోణాలు చేయాలా, సంపాదించాల అని ఆలోచన తప్ప రైతులను ఎన్నడు ఆదుకునే ప్రయత్నం చేయలేదని విమర్శించారు.దిగుబడి తగ్గడానికి యూరియా కొరతకు కారణం కొరతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కారణం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు కూడా కారణమేనన్నారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన సకాలంలో యూరియ అందించకపోవడం వలన ఇవాళ పెట్టుబడి రైతులకు పూర్తయింది. పంటలు హార్వెస్టింగ్ దశకు వచ్చాయి మూడు పంటలకు సంబంధించి 50 శాతం పైబడి పంట దిగుబడి తగ్గిపోతుంది వెంటనే ప్రతి ఎకరాకు రైతుకు 25వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. మద్దతు ధరకు కూడా దిక్కులేదు. 2400 రూపాయలు మద్దతు ధర ఉండంగా 1951 మించి ధర వచ్చే పరిస్థితి లేదు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలన్నారు.మార్క్ఫెడ్ కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర కొనుగోలు మీద మేడారం కు వచ్చే రేవంత్ రెడ్డి వెంటనే ప్రకటన చేయాలి. నష్టపోయిన ప్రతి పంటకి ప్రతి రైతుకు 25వేల రూపాయలను వ్యవసాయ శాఖను ఆదేశించి సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి ఉంది దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సోమవారం 250 చోట్ల యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. కాంగ్రెస్ పరిపక్వత లేని విధానాల వల్ల యూరియా కోసం వృద్దులు, మహిళలు చంటి బిడ్డలతో ఎదురు చూస్తున్నారు .. ఇవాళ ఒక్కరోజే లక్షన్నర పైచిలుకు మంది రైతులు యూరియా కోసం బారులు తీరారన్నారు. సకాలంలో యూరియా అందించాక పంటలు ఎర్రబారాయి. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెప్తోంది. వారం పది రోజుల తర్వాత యూరియా ఇస్తే ఏం ఉపయోగం , అదను తప్పితే యూరియా ఏం చేసుకోవాలని ప్రశ్నించారు. బ్లాక్ మార్కెట్లకు తరలుతున్నా యూరియా మీద ఒక్క సమీక్ష పెట్టలేదు.వివిధ రకాల పంటలు 50 శాతం మేర పంట దిగుబడి ఉమ్మడి వరంగల్ జిల్లాలో తగ్గిందన్నారు. మార్కెట్ లో మొక్కజొన్న కొనే దిక్కులేదు. పంట ఏదైనా దిగుబడి తగ్గిన వాటికి రూ. 25 వేలు సబ్సిడీ రూపంలో నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మునిగాల వెంకటరెడ్డి ,నాగెల్లి వెంకటనారయణ , గోనె యువరాజు ,రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు,వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ బాధ్యులు ,నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# యూరియా కోసం వృద్ధుల నిరీక్షణ



**ఖానాపురం సెప్టెంబర్ 22 ( సాక్ష్యం న్యూస్ ) :** చేతిలో కర్ర పట్టుకుని కూర్చున్న వృద్ధులు ఫించన్ కోసమే అనుకుంటే పోరపాటే అవుతుంది. యూరియా బస్తా కోసం పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాఖాల ఆయకట్టు రైతులు యూరియా బస్తా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఖానాపురం ప్రాథమిక సహకార సంఘం అద్వర్యంలో యూరియా సోమవారం పంపిణీ చేయనున్నట్లుగా తెలిసి ముందస్తుగానే అదివారం అర్ధరాత్రి నుండి రైతులు ,మహిళలు ,వృద్ధులు పిల్లలు లైన్ కట్టారు. కాగా ఖానాపురం మండలం మనుబోతులగడ్డలో పాత గ్రామ పంచాయతీ వద్ద యూరియా టోకెన్ల కోసం అలాగె లైన్ లు కట్టారు. మరుసటి రోజు సోమవారం వరకు వేచి ఉన్నారు. అలా వేచి ఉన్న వృద్ధులు మహిళలు ఓపిక నశించి పక్కనె ఉన్న సంప్ పై కూర్చొని దేవుడా ఏమిటి ఈకష్టాలు అంటూ దిగాలు చెందుతున్నారు.

# వయోవృద్ధుల మల్టీ డే కేర్ సెంటర్ కొరకు దరఖాస్తులు

## – మహిళా, శిశు, దివ్యంగుల వయోవృద్దులు సంక్షేమ శాఖ అధికారి కే శిరీష



**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్.22 (సాక్ష్యం న్యూస్)** జిల్లాలో వయోవృద్ధుల మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్ నడుపుటకు స్వచ్ఛంద సంస్థలు మరియు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యంగుల మరియు వయోవృద్దులు సంక్షేమ శాఖ అధికారి కే. శిరీష ప్రకటనలో తెలిపారు. మల్టీ సర్వీసు డే కేర్ సెంటరు నిర్వహించే వారు తెలంగాణ సొసైటీ రిజిస్ట్రేషన్ 2001, కంపెనీస్ యాక్టు 1956, ఇండియ న్ ట్రస్ట్ యాక్టు 1882 ద్వారా రిజిస్టర్ అయి ఉండా లన్నారు. ఎన్జీవో, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఓల్డ్ ఏజ్ హొామ్ లేదా చిల్డ్రన్స్ హొామ్, షెల్టర్ హొామ్స్ నిర్వహించడంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. ఎన్జీవో, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ బ్లాక్ లిస్టులో ఉండటం ఫైనాన్షియల్ ఫ్రాడ్ కేసుల్లో ఉండటం వంటి దరఖాస్తులు తిరస్కరించబడునని, ఆసక్తి ఉన్నవారు వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసుకొనుటకు దరఖాస్తులను ఐ డి ఓ సి లోని జిల్లా సంక్షేమ శాఖ వారి కార్యాలయం, మహబూబాబాద్, రూమ్ నెంబర్ 12 నందు తేది: 25.09.2025లోపు అందించవలసిందిగా ఈ సందర్భంగా అధికారి పేర్కొన్నారు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెంబర్ 9642174243, 8978698912 ను సంప్రదించగలరన్నారు.

# ప్రజావాణికి 65 దరఖాస్తులు స్వీకరణ

## – ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 22 సెప్టెంబర్** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు ,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కవులు, కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట


## – కళాకారులను సత్కరించిన ఎంపి డా కడియం కావ్య






**హన్మకొండ ( సాక్ష్యం న్యూస్ ) :** హనుమకొండ కాళోజీ కళాక్షేత్రంలో రెండో రోజు కాకతీయ నృత్య నాటకోత్సవాల ముగింపు వేడుకలకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కళాకారులను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ అంటేనే కవులు కళాకారులకు పెట్టింది పేరు అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బమ్మెర పోతన, సోమనాథుడు వంటి మహానుభావుల వారసత్వాన్ని స్వీకరించిన కవులు, రచయితలు ఇక్కడ ఉన్నారని తెలిపారు. దాశరథి, కాళోజీ సోదరుల వంటి వారు వరంగల్ సాహిత్యరంగంలో స్ఫూర్తిని నింపారని పేర్కొన్నారు. వరంగల్ నగరాన్ని సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ కళాక్షేత్రన్ని నిర్మించి ప్రారంభించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కవులు, కళాకారులకు పెద్దపీట వేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులు, కళాకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి ఆర్థిక సహాయం, ఇంటి స్థలాలను అందిస్తోందన్నారు. కోటి రూపాయల నగదు పురస్కారాలు, సామాజిక భద్రత కల్పించడం, పింఛన్లు వంటి చర్యల ద్వారా వారి కళా వారసత్వాన్ని కాపాడటంతో పాటు, వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కవులు కళాకారులకు ఇస్తున్న ప్రాముఖ్యతకు ఇది నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాట్య గురు, అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, ఇతర కౌలు కళాకారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేటప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



**సదాశివపేట సాక్ష్యం న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం హెచ్డిఎఫ్ హాస్పిటల్ డేవలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారికి సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు లో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డా. విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ కలసి వినతి పత్రం సమర్పించారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటు కు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా ఒరులను ఆదేశించారు తక్షమే సమస్య పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే కు ఆసుపర్డెంట్, ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

# శివరామ క్షేత్ర ఆలయానికి స్టూళ్ళ బహుకరణ




**ఖానాపురం సెప్టెంబర్ 22 ( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేటలో గల శివరామ క్షేత్ర ఆలయానికి బుధరావుపేట గ్రామ వాస్తవులు మల్యాల రజిని – మధుకర్ రావు దంపతులు మూడు వేల రూపాయల గల ప్లాస్టిక్ స్టూళ్ళను ఆలయ పూజారి శేఖర్ చార్యులు ,ఆలయ నిర్మాణం చైర్మన్ నడిపెల్లి రాజేశ్వర్ రావుల సమక్షంలో ఆలయంలో అందజేశారు. అనంతరం అదంపతులకు ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భగవంతుని కోరారు.

# శేర్లింగంపల్లి గౌలిడోడ్డి గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలు



**హైదరాబాద్, సాక్ష్యం** శేర్లిం గంపల్లి నియోజకవర్గ పరిధిలోని గౌలిదొడ్డి గ్రామంలోని పోచమ్మ % – % ఎల్లమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల తొలి రోజు అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బాల త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి ఆహ్లాద పరిచారు. గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం పూలతో, దీపాలతో శోభాయమానంగా అలంకరించబడగా, భక్తులతో సందడిగా మారింది.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో, దేవాలయ అధ్యక్షులు జంగయ్య యాదవ్ సారథ్యంలో ఈ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలతో అమ్మవారి దర్శనం భక్తులకు కల్పించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# ఎమ్మెల్యే దాతృత్వం





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం క్యాంప్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో మాతృలో ఉన్న మంచినీటి బావిలో ఇటీవల కురిసిన బారి వర్షానికి కూలి మోటార్ లేక మంచి నీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే తన సొంత నిధుల నుండి 50వేల రూపాయలతో మోటార్ ను కొనిచ్చి ఎమ్మెల్యే పి. ఆర్. ఓ. గుగులోత్ నరేష్ నాయక్ నీ పంపించి అతను దగ్గరుండి ఆ బావికి మోటార్ బిగించి,స్విచ్ ఆన్ చేసి నడిపించి వచ్చారు.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే దాత్రుత్వానికి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఇస్లావత్ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భానోత్ మహేష్, వెంకన్న, సురేష్,ప్రవీణ్ , శ్రీకాంత్, గ్రామ సిబ్బందిని గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో బ్యాంకు ఆఫ్ ఇండియా
# ప్రాసెసింగ్ కార్యాలయం ప్రారంభం



**వరంగల్ : సెప్టెంబర్ 22 (సాక్ష్యం న్యూస్)** బ్యాంకు ఆఫ్ ఇండియా (%దీూ×%) ప్రాంతీయ రుణాల ప్రాసెసింగ్ కార్యాలయాన్ని వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి ప్రాంతంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. బీఓఐ తెలంగాణ జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాంకు ప్రాసెసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాసెసింగ్ కార్యాలయం ద్వారా వ్యాపార, వ్యవసాయ, గృహ నిర్మాణ, వాహనాలు, విద్య తదితర రుణాలు త్వరితగతిన అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తమ ఖాతాదారులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఈ బ్రాంచిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా తెలంగాణ జిల్లాలకు ఈ కార్యాలయం తన సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఓఐఓఏ జనరల్ సెక్రటరీ గాలేటి నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా కి 120 సంవత్సరాల ఘన చరిత్ర ఉందని, ఖాతాదారుల సహకారంతో బ్యాంకు మరింత వృద్ధి చెందుతూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ లు కే. మధుకర్ గౌడ్, కే. దీపక్, ఎస్ఎస్ చౌహాన్, మేనేజర్ లు గోపిక్రిష్ణ, జీవన్, రాజేష్, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కస్టమర్ లు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి
– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )22 సెప్టెంబర్** జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డా.బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాహుల్ రాజ్ , డిఎంఓ జోజి ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జైచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం
– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 22 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో కురిసిన భారీ వర్షాల కారణంగా 11, 18వ వార్డులలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలనలో కొన్ని లోతైన ప్రాంతాల్లో నీరు నిల్వవడం మరియు గుంతల్లో నీరు నిల్వ ఉండడం వలన సమస్యలు తలెత్తి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నాయని గుర్తించి, నిల్వనీటిని తొలగించి సాధారణ పరిస్థితులు పునరుద్ధరించేందుకు మున్సిపల్ సిబ్బంది తక్షణ చర్యలు తీసుకున్నారు. అవసరమైతే అదనపు డీ%-%వాటరింగ్ పరికరాలను వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అలాగే, తుఫాను నీటికి సరైన ప్రవాహం ఉండేలా మురుగు కాలువలు, మాన్‌హోల్స్‌లోని అవరోధాలను తొలగించేందుకు శానిటేషన్ బృందాలకు కమిషనర్ శ్రీనివాస్ ఆదేశాలు జారీచేశారు.ప్రభావిత కాలనీలలో నివసించే ప్రజలు నీటివల్ల వ్యాపించే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే సమయంలో ఆరోగ్య %ఓ% పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి సున్నితమైన ప్రాంతాలలో డిస్ఫెక్షన్, బ్లీచింగ్ పనులు చేయాలని ఆదేశించారు.ప్రస్తుత వర్షాకాలంలో ఇలాంటి నీరు నిల్వ సమస్యలు మళ్లీ తలెత్తకుండా మున్సిపాలిటీ నిరంతర పర్యవేక్షణలో అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీ ఎన్. రమణ, రవి తేజ, పీ. నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశంలోనే అతిపెద్ద
# లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్ ప్రారంభం













**హైదరాబాద్, సెప్టెంబర్ 22 సాక్ష్యం** మిరాయ్ హీరోయిన్ రీతికా నాయక్ ప్రియాంకతో కలిసి భారతదేశంలోనే అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ గోయాజ్, గాజువాక లో 16వ బ్రాంచ్ ను ప్రారంభించారు. హీరోయిన్ రీతికా నాయక్ మాట్లాడుతూ ఇక్కడ కలెక్షన్స్ చాలా బాగున్నాయి ఎంతగానో నచ్చాయి సిల్వర్ జ్యువెలరీ కేటగిరీలో కొత్త నిర్వచనాన్ని సృష్టిస్తున్న గోయాజ్, వేగంగా దక్షిణ భారతదేశ వ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇపుడు మన గాజువాక కూడా వచ్చింది జ్యువెలరీ కలెక్షన్స్ లో గోయాజ్ ప్రత్యేకమని తెలిపారు.గోయాజ్ అదినేత ప్రియాంక మాట్లాడుతూ ఈ స్టోర్ విలాసవంతమైన సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. విస్తృతమైన, అద్భుతమైన కలెక్షన్లతో ఇది ఒక ప్రత్యేకమైన షాపింగ్ అనుభవం ఇస్తుంది అని వివాహా, వివిధ పండగలకు అన్ని సందర్భాలకు ఒకే చోట ఆభరణాలు అందుబాటులో ఉండడం తో పాటు దసరా సందర్భంగా తమ స్టోరీ ప్రారంభించి ప్రత్యేకమైన ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాము అని తెలిపారు.

**ఈ ఆఫర్లు సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 5 వరకు అందుబాటులో ఉంటాయి:** రూ.1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం రూ. 50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితంరూ. 25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే %-% రూ. 12,500 విలువైన సిల్వర్ జ్యువెలరీ (ఎంపిక చేసిన డిజైన్స్) ఉచితం. గోయాజ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోనే అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి.

# ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
– ఎంపీ రఘునందన్ రావు ఇంట్లో అమ్మవారిని నెలకొల్పిన బిజెపి శ్రేణులు
– తొలిరోజు ఘనంగా ప్రారంభమైన అమ్మవారిని ఉత్సవాలు





**దుబ్బాక సెప్టెంబర్ 22 సాక్ష్యం** దుబ్బాక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సోమవారం రోజున దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా మొదటి రోజున అమ్మవారి నెలకొల్పి యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా కొన్ని మండపాల వద్ద యూత్ సభ్యులు తొమ్మిది రోజులపాటు దీక్షను స్వీకరించారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

**– మెదక్ ఎంపీ రఘునందన్ ఇంట్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు**

దుబ్బాక పట్టణంలోని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్వగృహంలో సోమవారం రోజున శరన్నవరాత్రి ఉత్సవాలు క్షేత్ర నిర్వాహకులు రాచమల్లు సంతోష్ గౌడ్ నేతృత్వంలో శాస్త్రృత్తకంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటగా కలశ స్థాపనతో ఉత్సవాలకు అంకురపున చేశారు. ఉత్సవాల సందర్భంగా శతుషష్టి, ఉపచార పూజ , మంగళహారతి , నవావరణ హావనము తో పూజలు ప్రారంభించినట్లు వారు తెలిపారు. విజయ దుర్గ మాత దీక్ష తీసుకునేవారు కంకణ ధరలతో అమ్మవారి మాలలను రాచమల్లు సంతోష్ గౌడ్ , గాజుల భాస్కర్ ధరించారు. అనంతరం దుబ్బాక బిజెపి నాయకులు పూజలో పాల్గొని తీర్థప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి , ఎస్ ఎన్ చారి, కిష్టమ్మ గారి రమేష్ రెడ్డి, ఆకుల నరేష్ , సుంకోజ్ ప్రవీణ్ కుమార్ , ఎన్ వై గిరి, పెద్ది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం
– తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాధాకిషన్ – ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగిన వైద్య శిబిరం
– 179 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు

**తొగుట సెప్టెంబర్ 22 సాక్ష్యం** ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం ఏర్పడుతుందని తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం లో భాగంగా సోమవారం తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 179 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వారందరికీ ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబం అన్న నినాదంతో ప్రారంభించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపడుతుందని, మారిన జీవనశైలి, వాతావరణం కారణంగా కొంతమంది మహిళలు పలు వ్యాధులు భారిన పడుతున్నారు. ముఖ్యంగా బీపీ, షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధులు. అందువల్ల వారికి వైద్య పరీక్షలు చేసి రోగ నిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్స, మందులు అందిస్తారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి వాటికి చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మహిళలు వారి కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకుంటున్నారు వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం ద్వారా మహిళల అనారోగ్య సమస్యలను గుర్తించి వాటికి చికిత్స అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. మహిళలు వారి కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకుంటున్నారు కానీ వారి వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని, కుటుంబంలో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, ప్రభుత్వం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేకంగా డాక్టర్లను అందుబాటులో ఉంచి హెల్త్ చెకప్ లు చేయిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి స్పెషలిస్ట్ వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కీలక ఆటగాళ్లను వదులుకోనున్న ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘనంగా ఆరంభించాలని చూస్తోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో జట్టు గత ఎడిషన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌లో ఓడించి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదే ఉత్సాహం వచ్చే సీజన్ స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. అందుకే జట్టులో మార్పులు చేర్పులకు డిసెంబర్‌లో జరిగే వేలంలో పాల్గొనేందుకు కసరత్తు షురూ చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం డిసెంబ్‌లో మినీ వేలం నిర్వహిస్తారు. ఇందులో ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లలో కొన్ని మార్పులు చేయాలని అన్ని టీంలు చూస్తాయి. వేలంలో పాల్గొనేందుకు వీలుగా ముందు జట్లు కొంతమంది ఆటగాళ్లను రిలీజ్ చేస్తాయి. అలాంటి పనే ఆర్సీబీ కూడా చేయబోతోంది. ఆర్సీబీ నలుగురు ఆటగాళ్లను విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 కంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 8.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అతను 2022 నుంచి 2024 వరకు పంజాబ్ కింగ్స్ తరపున 11.50 కోట్లకు ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అతని ప్రదర్శన తీవ్ర నిరాశపరిచింది, చనాలను అందుకోలేకపోయింది. అతను 8 ఇన్నింగ్స్‌లలో 112 పరుగులు చేశాడు. తన బౌలింగ్‌లో పెద్దగా రాణించలేకపోయాడు. కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి ముందు లివింగ్‌స్టోన్‌ను విడుదల చేయాలని ఆర్సీబీ భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత సీజన్‌లో గాయపడిన దేవదత్ పాడిక్కల్ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మయాంక్ అగర్వాల్‌ను నియమించుకుంది. అతను 2025లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడాడు, 148.43 స్ట్రైక్ రేట్‌తో 95 పరుగులు చేశాడు. తదుపరి సీజన్‌కు పాడిక్కల్ అందుబాటులో ఉంటాడు, కాబట్టి వేలానికి ఎక్కువ డబ్బు సంపాదించడానికి జట్టు మయాంక్‌ను విడుదల చేయడాన్ని మొగ్గు చూపే అవకాశం ఉంది. మయాంక్ అగర్వాల్ రికార్డులో ఐదు జట్లకు 131 మ్యాచ్‌లు ఉన్నాయి, 2,756 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు 13 హాఫ్ సెంచరీలు చేశాడు.

దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగ్డి మంచి బౌలర్, కానీ అతను పెద్దగా ప్రభావం చూపలేదు. అతన్ని మొదట చెన్నై, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ 50 లక్షలకు కొనుగోలు చేశాయి. గత ఎడిషన్‌కు ముందు, అతన్ని బెంగుళూరు 1 కోటి రూపాయలకు కొనుగోలు చేసింది. ఇది అతని బేస్ ప్రైస్. అయితే, అతను మొత్తం సీజన్‌లో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, 4 వికెట్లు తీసుకున్నాడు. రికార్డుల గురించి చెప్పాలంటే, 2018 నుంచి ఆడుతున్న లుంగి ఎంగ్డి 16 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఏ సీజన్‌లోనూ అతను అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. ఆ మ్యాచ్‌లలో అతనికి 29 వికెట్లు ఉన్నాయి.బెంగుళూరు వేలానికి ముందు అతన్ని విడుదల చేయవచ్చు. లియామ్ లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌లలో ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1051 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 158.76, 13 వికెట్లు కూడా తీసుకున్నాడు.

# రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్

సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ టోర్నీతో వన్డేలకు గుడ్ బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరపున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే



నెలలో పాకిస్థాన్‌తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్‌కు సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్‌కప్ టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి.అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్‌కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్ టూర్‌లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది. కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు. 2023 వన్డే వరల్డ్ కప్‌లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్‌కప్‌లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

## పాకిస్థాన్ జట్టుపై షోయబ్ అక్తర్ విమర్శలు

టీమిండియా చేతిలో మరోసారి ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ టీమ్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు. అసలు టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో తనకు అర్థం కావడం లేదని, పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్, బౌలింగ్ ఏది సరిగ్గా లేదని విమర్శించాడు. తమ కెప్టెన్ సల్మాన్ అలీ అఘానే పెద్ద బొకడా గాడని, అతని వల్ల జట్టుకు నష్టం తప్పా ఒరిగేదేం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కాస్త పోటీ ఇచ్చినా.. భారత్



జోరుకు కళ్లెం వేయలేకపోయింది. అభిషేక్ శర్మ విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అక్తర్.. పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లపై ఘాటైన విమర్శలు చేశాడు.'పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో నాకు అస్సలు అర్థం కావడం లేదు. పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మిడిలార్డర్ సరిగ్గా ప్లాన్ చేయలేదు.

## ఐసీసీకి తలనొప్పిలా మారిన పాకిస్తాన్..

ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన సూపర్ 4 మ్యాచ్ కేవలం ఆటపరంగానే కాకుండా, పలు వివాదాలకు కూడా కేంద్రబిందువుగా నిలిచింది. భారత్‌తో జరిగిన హ్యాండ్‌షేక్ వివాదం తర్వాత, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలన్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు డిమాండ్‌ను ఐసీసీ రెండుసార్లు తిరస్కరించడంతో, క్రికెట్ సంస్థ మళ్లీ ప్రపంచ సంస్థ తలుపులు తట్టింది. ఆదివారం దుబాయ్‌లో భారత్‌తో జరిగిన ఆసియా కప్ సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్‌కు సంబంధించిన క్యాచ్-బ్యాక్ వివాదంపై పాకిస్తాన్ జట్టు యాజమాన్యం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి టెలివిజన్ అంపైర్‌పై ఫిర్యాదు చేసినట్లు ఒక నివేదిక తెలిపింది. రీప్లే క్లీన్ క్యాచ్‌కు స్పష్టమైన ఆధారాలు అందించకపోవడంతో శ్రీలంక అంపైర్ రుచిర పల్లియగురుగే జమాన్‌ను అవుట్ చేశాడు. అతను దానిని క్లీన్ క్యాచ్‌గా తీర్పు ఇచ్చాడు. ఆన్-ఫీల్డ్ అంపైర్ గాజీ సోహెల్ వేలు ఎత్తలేదు. నిర్ణయాన్ని టీవీ అంపైర్‌కు సూచించాడు. అతను



దానిని క్లీన్ క్యాచ్‌గా తీర్పు ఇచ్చాడు. ఒక కోణంలో చూస్తే, బంతి బౌన్స్ అయి సామ్సన్ గ్లోవ్‌లో పడినట్లు అనిపించింది. కానీ అంపైర్ వికెట్ కీపర్ వేళ్లు బంతి కింద ఉన్నాయని తీర్పు ఇచ్చాడు. జమాన్ కొద్దిసేపు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసి తన అసంతృప్తిని వ్యక్తం చేసి బయటకు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో "పాకిస్తాన్ జట్టు మేనేజర్ నవీద్ చీమా మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వద్దకు ఫిర్యాదు చేయడానికి వెళ్ళాడు. కానీ, అది అతని పరిధిలోకి రాలేదని తెలుస్తోంది. భారత్, పాక్ తొలి మ్యాచ్ నుంచి వివాదాలు నెలకొన్నాయి. ఈ వివాదం మ్యాచ్ ముగిసిన తర్వాత భారత ఆటగాళ్లు పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయడానికి నిరాకరించడంతో మొదలైంది. ఇది ఒక క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) భావించింది. దీనికి తోడు, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలోనే భారత ఆటగాళ్లు ఇలా వ్యవహరించారని పలు వార్తా సంస్థలు తెలిపాయి. ఈ పరిణామాన్ని తీవ్రంగా పరిగణించిన పీసీబీ, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ కరచాలనం జరిగేలా చూడటంలో విఫలమయ్యారని ఆరోపించింది. దీంతో, అతడిని టోర్నీ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఐసీసీకి ఫిర్యాదు చేసింది. అయితే, ఐసీసీ పాకిస్థాన్ చేసిన ఈ ఫిర్యాదును కొట్టిపారేసింది. మ్యాచ్ రిఫరీని తొలగించాలన్న పీసీబీ డిమాండ్‌ను తిరస్కరించింది. అంతేకాకుండా, పీసీబీ వ్యవహార శైలిపై ఐసీసీ సీరియస్ అయింది. మ్యాచ్ తర్వాత పీసీబీ చేసిన పలు నిబంధనల ఉల్లంఘనలపై ఐసీసీ హెచ్చరికలు జారీ చేసింది. తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే భారీ జరిమానాలు విధించాల్సి వస్తుందని కూడా ఐసీసీ పీసీబీకి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఐసీసీ నుంచి అనుకూల స్పందన రాకపోవడంతో, పీసీబీ టోర్నీని బహిష్కరిస్తామని బెదిరించింది. యూఏఈతో జరగాల్సిన మ్యాచ్‌కు ముందు పాక్ జట్టు హోటల్ గదుల్లోనే ఉండి, మైదానానికి వెళ్లడానికి నిరాకరించింది. అయితే, టోర్నీని బహిష్కరిస్తే దాదాపు రూ. 140 కోట్లు (16 మిలియన్ల అమెరికా డాలర్లు) నష్టపోవాల్సి వస్తుందని గ్రహించిన పీసీబీ, తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. చివరికి ఆ మ్యాచ్‌ను ఒక గంట ఆలస్యంగా ఆడింది.

ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ల మధ్య కూడా వాగ్వాదాలు, వివాదాస్పద సంజ్ఞలు చోటు చేసుకున్నాయి. పాక్ బౌలర్ హరీస్ రౌఫ్ భారత అభిమానుల వైపు "6-0" సంజ్ఞ చేయడం తీవ్ర దుమారాన్ని రేపింది. ఈ సంజ్ఞ పాకిస్థాన్ సైనిక దళం భారత ఫైటర్ జెట్‌లను కూల్చివేసినట్లు చేసిన అవాస్తవ ప్రకటనను సూచిస్తుంది. అటు, పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ తన అర్ధ శతకాన్ని బ్యాట్‌ను గన్‌లా ఎత్తి చూపడం ద్వారా జరుపుకున్నాడు. ఈ చర్యలు క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని భారత అభిమానులు తీవ్రంగా విమర్శించారు.మొత్తంగా, ఆసియా కప్ 2025లో భారత్-పాక్ మ్యాచ్ కేవలం క్రికెట్ ఆటకే పరిమితం కాకుండా, రాజకీయాలు, వివాదాలతో కలగలిసిపోయింది. మైదానంలో ఆట కంటే కూడా వివాదాలే ఎక్కువగా చర్చకు దారితీశాయి.

# పాకిస్థాన్‌తో మాకు పోటీ ఏంటి?

## టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఇకపై బిగ్గెస్ట్ రైవలరీ మ్యాచ్ కాదని టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నారు. ఇరు జట్ల గెలుపోటములు తెలుసుకుంటే.. ఇది గొప్ప రైవలరీ అవ్వదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్ ఫ్యాన్స్ మండిపోయేట్టు చేస్తున్నాయి.ఆసియా కప్ 2025 సూపర్ 4 రౌండ్‌లో భారత్ తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో వారు 172 పరుగుల లక్ష్యాన్ని సులభంగా




సాధించారు. పాకిస్తాన్‌పై భారత జట్టు భారీ విజయం సాధించిన తర్వాత.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పాకిస్థాన్ జట్టుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పాక్ జట్టుపై చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ విపరీతంగా వైరల్ చేస్తున్నారు. భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ రైవలరీ మ్యాచ్ కాదని.. పాకిస్థాన్ బలమైన జట్టు కాదని ఆయన చేసిన ప్రకటనతో పాకిస్థాన్ ఫ్యాన్స్ అందరూ మండిపడుతున్నారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఫ్యాన్స్ మాత్రం పండగ చేసుకుంటున్నారు. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో సల్మాన్ అలీ ఆఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును టీమ్ఇండియా మరోసారి మట్టికరిపించింది. ఈ పరిస్థితిలో మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ఒక ప్రశ్నను లేవనెత్తారు. సూర్యకుమార్ ఆలోచించకుండా.. "నేను ఈ ప్రశ్నకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మీరందరూ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ప్రశ్నలు అడగడం మానేయాలని నేను భావిస్తున్నాను" అని స్పందించారు. "రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడగా.. గెలుపు-ఓటముల రికార్డు 7-7 లేదా 8-7 అయితే, అది మంచి రైవలరీ మ్యాచ్ అంటారు. అలాంటివి అసలైన మ్యాచ్‌లు. కానీ గెలుపు-ఓటముల రికార్డు 13-0 లేదా 10-1 లాగా ఏకపక్షంగా ఉంటే.. దానిని రైవలరీ మ్యాచ్ అని ఎలా పిలుస్తారు? మేము వారి కంటే మెరుగైన క్రికెట్ ఆడాము" అని టీమ్ఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కుండబద్ధలు కొట్టారు. గత ఎనిమిది రోజుల్లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించినందున సూర్యకుమార్ కామెంట్స్ ఇప్పుడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సూపర్ 4 రౌండ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 171 పరుగులు చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.5 ఓవర్లలోనే విజయం సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ల కృషితో ఈ విజయం సాధ్యమైంది. పాకిస్థాన్ తరఫున సాహిబ్‌జాదా ఫర్హాన్ ప్రశాంతంగా అర్ధ సెంచరీ సాధించాడు. కానీ మిగతా ఆటగాళ్లెవరూ ఆకట్టుకోలేకపోయారు. భారత పార్ట్ టైమ్ బౌలర్ శివమ్ దూబే కీలక వికెట్లు తీసి పాకిస్థాన్ పరుగుల వేగాన్ని తగ్గించాడు. గత 15 ఏళ్లలో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన 31 మ్యాచ్‌లలో భారత్ ఆధిపత్యం చెలాయించింది. 23 మ్యాచ్‌లలో విజయం సాధించింది. టెస్టులు, వన్డేల్లో పాకిస్తాన్ మొత్తం మీద ఆధిక్యంలో ఉండగా.. టీ20ల్లో భారత్ 15 మ్యాచ్‌లలో 11 మ్యాచ్‌లలో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ గణాంకాలు సూర్యకుమార్ యాదవ్ వాదనకు బలం చేకూరుస్తున్నాయి.



# అభిషేక్ శర్మ రికార్డుల మోత..

భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అభిషేక్ నిన్నటి %Xచీణ జం ్రాఖా% మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హాఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హాఫీజ్ పేరిట ఉంది. హాఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తిఖర్ అహ్మద్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. ఇఫ్తిఖర్ 2022లో మెల్‌బోర్న్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచ్లో 32 బంతుల్లో అర్ధ శతకం బాదాడు. పాకిస్తాన్ బ్యాటర్ మిస్బా ఉల్ హక్ ఈ జాబితాలో 5వ స్థానంలో ఉన్నాడు. 2007లో డర్బన్లో జరిగిన మ్యాచులో మిస్బా 33 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచులో వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే సిక్సర్లు రెండు మ్యాచులలో కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్. దాంతో పాటు అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్ కూడా ఇతడే. టీ20ల్లో ఎదుర్కొన్న అతి తక్కువ బంతుల్లోనే 50 సిక్స్‌లు బాదిన రికార్డు సాధించాడు. తాను ఎదుర్కొన్న 331 బంతుల్లో అభిషేక్ శర్మ 50 సిక్సర్లు బాదాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ (366 బంతుల్లో) పేరిట ఉండేది. ఈ జాబితాలో 3వ స్థానంలో రస్సెల్, 5వ స్థానంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు.

# 'ఓజీ' చిత్రం అందరినీ రంజింపజేసేలా ఉంటుంది: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

## 'ఖుషి' అప్పుడు చూశాను ఈ జోష్.. మళ్ళీ ఇప్పుడు 'ఓజీ'కి చూస్తున్నాను: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. సుజీత్



దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్నారు. 'ఓజీ' సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా నుండి విడుదలైన ఒక్కో కంటెంట్, ఆ అంచనాలను పెంచుతూ వచ్చింది. ప్రస్తుతం భారతీయ సినిమాలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా 'ఓజీ' నిలిచింది. సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం కోసం అందరూ వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

ఆదివారం సాయంత్రం ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్ లోని ఎల్.బి. స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అభిమానుల కోలాహలం నడుమ వైభవంగా జరిగిన ఈ వేడుకకు చిత్ర బృందంతో పాటు, సినీ రంగానికి చెందిన అతిరథ మహారథులు హాజరయ్యారు. సంగీత దర్శకుడు తమన్, తన బృందంతో కలిసి అద్భుతమైన సంగీత ప్రదర్శనతో అభిమానుల్లో ఉత్సాహం నింపారు. ఈ సినిమాలో తాను ఆలపించిన 'వాషి యో వాషి' గీతాన్ని పవన్ కళ్యాణ్ లైవ్ లో వేదికపై పాడటం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే, ప్రీ రిలీజ్ వేడుకలో అభిమానుల కోసం ప్రత్యేకంగా 'ఓజీ' ట్రైలర్ ను ప్రదర్శించారు. అద్భుతమైన ఈ ట్రైలర్ చూసి, అభిమానుల ఉత్సాహం రెట్టింపు అయింది. ఈ కార్యక్రమంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "సినిమాల్లో వేసుకునే కాస్ట్యూమ్స్ తో నేనెప్పుడూ ఇలాంటి వేడుకలకు హాజరుకాలేదు. దర్శకుడు సుజీత్ వల్ల, మొదటిసారి ఇలా సినిమా కాస్ట్యూమ్స్ తో వచ్చాను. ఇదంతా అభిమానుల కోసమే. 'వాషి యో వాషి' అనేది జపనీస్ హైకూ(పద్యం). "నువ్వు అందనంత ఎత్తులో ఉన్నావు.



నిన్ను నేలకు దించుతాను" అని విలన్ కి హీరో తెలియజేసే సందర్భంలో ఈ హైకూ వస్తుంది. ఓజీతో పెట్టుకుంటే మరణం ఎంత భయంకరంగా ఉంటుందో ఈ పాట ద్వారా చెప్పడం జరిగింది. ఇమ్రాన్ హష్మీ గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. 'జలక్ తిక లాజ' అంటూ అప్పట్లో ఉర్రుతలూగించారు. ఆయన అద్భుతమైన నటుడు. సుజీత్ నా వీరాభిమాని. జానీ సినిమా సమయంలో చాలా రోజులు హెడ్ బ్యాండ్ కట్టుకొని తిరిగానని నాతో చెప్పాడు. సినిమా మీద పిచ్చితో ఇక్కడిదాకా వచ్చాడు. సాహో సినిమా తీసిన తర్వాత త్రివిక్రమ్ గారు.. దర్శకుడు సుజీత్ తో మీరు సినిమా చేస్తే బాగుంటుందని, దానయ్య గారి ద్వారా నాకు పరిచయం చేశారు. సుజీత్ కథ చాలా సింపుల్ గా చెప్తాడు. కానీ, సినిమా తీసేటప్పుడు అతని సత్తా తెలుస్తుంది. నేను కాకుండా ఈ సినిమాకి ఇద్దరు స్టార్లు ఉన్నారు. మొదటి స్టార్ దర్శకుడు సుజీత్. రెండో స్టార్ సంగీత దర్శకుడు తమన్. వీళ్ళిద్దరూ ఈ సినిమా కోసం పిచ్చిగా పనిచేశారు. ఈ సినిమా కోసం వీళ్ళు ఒక మాయలోకి వెళ్ళిపోయి, ఆ మాయలోకి నన్ను కూడా తీసుకెళ్లారు. ఈ సినిమాలోని ప్రతి అంశం మిమ్మల్ని రంజింపజేసేలా ఉంటుంది. రవి కె చంద్రన్ గారు, మనోజ్ పరమహంస గారు అద్భుతమైన విజువల్స్ అందించారు. ప్రియాంక మోహన్ గారు ఈ సినిమాలో 80ల నాటి హీరోయిన్ లా కనిపిస్తారు. సినిమాలో మా ఇద్దరి మధ్య అనుబంధం తక్కువసేపే ఉన్నప్పటికీ, చాలా హృద్యంగా ఉంటుంది. మనకి ఇలాంటి జీవితం ఉంటే బాగుండు అనిపిస్తుంది. తక్కువ నిడివిలో అంత చక్కటి ప్రేమకథను చూపించాడు సుజీత్. వెండితెరపై కవిత్వం రాసినంత అందంగా రవి చంద్రన్ గారి విజువల్స్ ఉంటాయి. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురుచూస్తున్నారు. నేను ఖుషి అప్పుడు చూశాను ఈ జోష్. అలాంటి జోష్ మళ్ళీ ఇప్పుడు చూస్తున్నాను. సినిమాలు వదిలేసి నేను పాలిటిక్స్ లోకి వెళ్ళిపోయినా, మీరు నన్ను వదల్లేదు అనిపిస్తుంది. మీరే నాకు భవిష్యత్ ఇచ్చింది. మీరిచ్చిన బలంతోనే ఇప్పుడు ప్రజల కోసం పోరాడుతున్నాను. నేను సినిమా ప్రేమికుడిని. సినిమా చేసేటప్పుడు, సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. అలాగే పాలిటిక్స్ చేసేటప్పుడు, పాలిటిక్స్ తప్ప వేరే ఆలోచన ఉండదు. సినిమా చేసేటప్పుడు.. సినిమా ఎంత బాగా చేయాలి, దర్శకుడు చెప్పింది ఎంత బాగా చేయాలనే ఆలోచన మాత్రమే ఉంటుంది. నాకు జపనీస్ తెలీదు. ఈ సినిమా కోసం నేర్చుకున్నాను. సుజీత్ డైరెక్షన్ టీంకి నా ప్రత్యేక అభినందనలు. నేను డైరెక్షన్ చేసే సమయంలో ఇలాంటి టీం ఉండుంటే.. నేను పాలిటిక్స్ లోకి వచ్చి ఉండేవాడిని కాదేమో. తమన్ టీం కూడా అద్భుతంగా పని చేసింది. ఈ సినిమాలో ర్యాప్ పాడింది మన తెలుగువాళ్ళే. తెలుగు వాడంటే ఉరుముతుంది ఆకాశం. శ్రియా రెడ్డి గారు అద్భుతమైన నటి. కరెక్ట్ గా చెప్పాలంటే సివంగి. భవిష్యత్ లో ఆమెతో కలిసి పని చేస్తానని మాట ఇస్తున్నాను." అన్నారు.

సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. "ఓజీ సినిమాని దర్శకుడు సుజీత్ మామూలుగా తీయలేదు. మనందరం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారిని ఎలా చూడాలనుకుంటున్నామో అలా చూపించబోతున్నాడు. ఈ సినిమా కోసం రెండేళ్లుగా ఎంతో కష్టపడ్డాడు. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది." అన్నారు.

కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ మాట్లాడుతూ.. "ఇంత పెద్ద క్రౌడ్ నేనెప్పుడూ చూడలేదు. ఇంత ఎనర్జీ నేనెప్పుడూ చూడలేదు. మీ అందరినీ ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది. మీ ఉత్సాహాన్ని రెట్టింపు చేసేలా ఓజీ సినిమా ఉంటుంది." అన్నారు. ఈ వేడుకలో నటీనటులు శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, వై. రవిశంకర్, కోన వెంకట్ తదితరులు పాల్గొని 'ఓజీ' సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ "మా వందే" నుంచి హీరో ఉన్ని ముకుందన్ బర్త్ డే విశెస్ పోస్టర్ రిలీజ్

అసమాన ప్రజానేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బయోపిక్ ను "మా వందే" టైటిల్ తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోదీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోదీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. ఈ రోజు హీరో ఉన్ని ముకుందన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. తన నట ప్రతిభతో ప్రధాని మోదీ పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారు హీరో ఉన్ని ముకుందన్.

ప్రధాని మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా మా సినిమాలో చూపించబోతున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్ తో రూపొందే "మా వందే" చిత్రాన్ని పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ నిర్మాణవుతోంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశం "మా వందే" చిత్రంలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది.
నటీనటులు – ఉన్ని ముకుందన్, తదితరులు




## ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్

తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు– తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు– వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు– సమాచారం.

## అనకొండ తిరిగి వచ్చేసింది:

### పాల్ రుడ్, జాక్ బ్లాక్ లతో నవ్వులు, యాక్షన్, థ్రిల్స్ పక్కా!


ప్రేక్షకులను ఒకప్పుడు ఉర్రూతలూగించిన హాలీవుడ్ యాక్షన్ సిరీస్ 'అనకొండ' సరికొత్త అవతారంలో మళ్లీ వెండి తెరపైకి రాబోతోంది. ఈసారి కేవలం భయం మాత్రమే కాకుండా యాక్షన్, కామెడీ, క్రూరమైన గందరగోళం కలగలిపి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. పాల్ రుడ్, జాక్ బ్లాక్ ప్రధాన



పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఈ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది.
సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా నిర్మించిన ఈ చిత్రానికి టామ్ గోర్మికన్ దర్శకత్వం వహించారు. ఇక కథ విషయానికి వస్తే, మధ్య వయసులో ఉన్న ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ – డగ్ (జాక్ బ్లాక్) మరియు గ్రిఫ్ (పాల్ రుడ్) – తమ అభిమాన పాత సినిమాను రీమేక్ చేయాలనుకుంటారు. ఇందుకోసం అమెజాన్ అడవిలోకి వెళ్లిన వీరికి ఊహించని విధంగా ఒక నిజమైన భారీ అనకొండ ఎదురవుతుంది. ఇక అప్పటి నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి వీరు సినిమా నిర్మాతల నుండి అసాధారణమైన పోరాట యోధులుగా మారాల్సి వస్తుంది.
ఈ సినిమాలో కామెడీ, థ్రిల్లింగ్ సాహసాలుతో పాటు ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు పుష్కలంగా ఉంటాయి. స్టీవ్ జాన్, థాండివే న్యూటన్, డానియేలా మెల్చియోర్, సెల్టన్ మెల్లో వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. బ్రాడ్ ఫుల్లర్, ఆండ్రూ ఫార్మ్, కెవిన్ ఎట్టెన్, మరియు టామ్ గోర్మికన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఈ క్రిస్మస్ కు అనకొండ ఖచ్చితంగా ప్రేక్షకులకు ఒక చిరస్మరణీయమైన సినిమా అనుభూతిని అందిస్తుంది.

## రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేసిన రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ 'కాంతార: చాప్టర్ 1' విజువల్ వండర్, గూస్‌బంప్స్ ట్రైలర్

రిషబ్ శెట్టి, హోంబాలే ఫిల్మ్స్ "కాంతార" బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. 2022లో విడుదలైన ఈ చిత్రం పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బెంచ్‌మార్క్స్ క్రియేట్ చేసింది. హోంబలే ఫిలింస్‌కి గ్రేట్ మైల్ స్టోన్ గా నిలిచింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్ ని రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు. 'నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు? అనే డైలాగ్ తో మొదలైన ట్రైలర్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులుని కాంతారా ప్రపంచంలోకి తీసుకెళ్ళింది. "ఎప్పుడు మనిషి అధర్మం వైపు వెళ్తాడో.. ధర్మాన్ని కాపాడ్డానికి ఆ ఈశ్వరుడు తన గణాలని పంపుతూనే



ఉంటాడు. ఈ అన్ని గణాల వచ్చి కొలువైంది ఈ పుణ్యభూమిలో" అనే డైలాగ్ కాంతారా ఎసెన్స్ ని ప్రజెంట్ చేసింది. ట్రైలర్ చివర్లో ఈశ్వరుడి దర్శనం గూజ్ బంప్స్ తెప్పించింది. రిషబ్ శెట్టి ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్ తో అదరగొట్టారు. యాక్షన్ సీన్స్ లో నెక్స్ట్ లెవల్ లో కనిపించారు. యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ అద్భుతంగా కనిపించింది. రిషబ్ శెట్టి, రుక్మిణి ప్రేమ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో ఆకట్టుకున్నారు. దర్శకుడిగా రిషబ్ శెట్టి అద్భుతాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఫ్రేమ్ అదిరిపోయింది. అరవింద్ ఎస్ కశ్యప్ కెమెరా వర్క్ మార్వలెస్ గా వుంది. బి అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ ఎమోషన్ ని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్ వినేశ్ బంగ్లాన్ సరికొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశారు. హోంబలే ఫిలింస్ ప్రొడక్షన్ వాల్యూస్ వరల్డ్ క్లాస్ లో వున్నాయి. విజువల్ వండర్ గా నిలిచిన కాంతార: చాప్టర్ 1 ట్రైలర్ సినిమాపై అంచనాలని రెట్టింపు చేసింది. ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు– శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756